ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
5
గురువారం 14 ఆగస్టు 2025





బాపట్ల మండలంలో నీటమునిగిన పొలాలను రైతులు, నాయకులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

పర్చూరు మండలం స్వర్ణ సమీపంలో పొలాల్లో చేరిన వర్షపు నీరు

నేడు పాఠశాలలకు సెలవు

భారీవర్షాల నేపథ్యంలో, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ పురుషోత్తం తెలిపారు. అన్ని యాజమాన్య ప్రైవేట్ పాఠశాలలకు సెలవు వర్తిస్తుందని చెప్పారు.

వర్ష బీభత్సం

జిల్లా వ్యాప్తంగా ముంచెత్తిన వాన

- కుంభవృష్టితో జన జీవనం అస్తవ్యస్తం
- ఉప్పొంగిన వాగులు.. స్తంభించిన రాకపోకలు
- లోతట్టు ప్రాంతాలు సహా పలు గ్రామాలు జలదిగ్బంధం



కొల్లూరు మండలంలో పసుపులో నిలిచిన వర్షం నీరు





అరవింద వారధి వద్ద ఉధృతంగా వరద ప్రవాహం

ఆకాశానికి చిల్లుపడిందా.. మేఘాలు నీటిని కుమ్మరిస్తున్నాయా.. అన్నట్లుగా మంగళవారం అర్ధరాత్రి, బుధవారం సాయంత్రం జిల్లాలో వర్ష బీభత్సం సృష్టించింది. గంటల తరబడి ఏక ధాటిగా కురిసిన వర్షంతో జనం వణికి పోయారు. కుండపోత వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. జిల్లా అంతటా భారీ వర్షాలు కురిశాయి. కొన్ని మండలాల్లో కుండపోత వర్షం కురిసింది. జిల్లా కేంద్రంతో పాటు పలు పట్టణాలు, ప్రధాన రహదారులను వాన నీరు ముంచెత్తింది. మంగళవారం ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షంతో నిద్రలో ఉన్న వారు కూడా వణికిపోయారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో ఏమి జరుగుతుందోనని ప్రజలు భీతిల్లిపోయారు. బుధవారం ఉదయం కొన్ని ప్రాంతాల్లో తెరిపిచ్చినా సాయంత్రం మళ్లీ వరుణుడు వణికించాడు. తెరిపి ఇవ్వకుండా కురిసిన వర్షంతో వాగులు, డ్రెయిన్లు, కాల్వలు పొంగి ప్రమాదకరంగా ప్రవహిస్తున్నాయి. పట్టణాల్లోని శివారు కాలనీలు, లోతట్టు ప్రాంతాలతో పాటు పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. పలు ప్రాంతాల్లో రహదారులపై వర్షపు నీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. వాన నీటి ముంపుతో పంట పొలాలు సైతం తటాకాలను మరిపిస్తున్నాయి. పలు మండలాల్లో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. మరో మూడు రోజులు ఇదేరీతిన వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ అంచనాలు అటు రైతులను, ఇటు ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఇద్దరు మృతి



మృతి చెందిన నేలపాటి భరత్


గుర్తు తెలియని మృతదేహం

రాజుపాలెం మండలంలోని కొండమోడు సమీపంలోని కోతుల వాగులో 45 ఏళ్ల వ్యక్తి మృతదేహం బుధవారం కొట్టుకు వచ్చింది. ఇతడి వివరాలు తెలియ లేదు. నంబూరులో వాగు ఉధృతికి అదే గ్రామానికి చెందిన నేలపాటి భరత్(14) గల్లంతయ్యాడు. స్థానిక జడ్పీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న బాలుడు వాగును చూసేందుకు వెళ్లి జారిపడి కొట్టుకుపోగా గజ ఈతగాళ్లు మృతదేహాన్ని వెలికితీశారు.

పెదకూరపాడు - అబ్బరాజుపాలెం గ్రామాల మధ్యలోని లోలెవల్ చప్టా వద్ద తెల్లవారు జామున ద్విచక్ర వాహనంపై వెళుతున్న సాగర్, సన్నీ అనే ఇద్దరు యువకులు వాగులో కొట్టుకుపోయారు. వారిని పోలీసులు రక్షించారు.



కొరిశపాడు మండలం దైవాలరావు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో చేరిన నీరు



కారంచేడు మండలం స్వర్ణ సమీపంలో పూర్తిగా నీటమునిగిన పొలాలు



బాపట్ల: రామకృష్ణపురంలో పూరింట్లోకి చేరిన వర్షపునీరు



చీరాలలో తటాకాన్ని తలపిస్తున్న రహదారి



- అమరావతి ధ్యానబుద్ధ వద్ద కృష్ణమ్మ పరవళ్లు

మరిన్ని కథనాలు 8 లో..



రేపల్లె పట్టణం జగనన్నకాలనీలో గృహాల మధ్యకు చేరిన వర్షపునీరు

జిల్లాలో.. హై అలర్ట్

జిల్లా స్థాయిలో.. కంట్రోల్ రూమ్ 08643-220226

ముంపు భయంతో లంకవాసుల వణుకు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి) బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో జిల్లా అంతటా జలదిగ్బంధంగా మారింది. అనేక ప్రాంతాల్లో పిడుగులు, ఈదురుగాలులతో వర్షాలు కురిశాయి. దీంతో జిల్లా కేంద్రం బాపట్లతో పాటు పలు పట్టణాలు, గ్రామాల్లో ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో ప్రజలు తీవ్రంగా ఇక్కట్లకు గురయ్యారు. భారీ వర్షాలు, వరదల హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో హైఅలర్ట్‌ను (మిగతా 6వ పేజీలో)

నిండుకుండల్లా జలాశయాలు

ఇప్పటికే జలాశయాలు నిండుకుండల్లా ఉన్నాయి. రెండు రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలతో ఎగువ నుంచి వరద పోటెత్తుతోంది. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 2,28,141 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో బుధవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. భారీ వర్షాలకు ఎత్తిపోతల జలకళను సంతరించుకుంది. 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు దుముకుతూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది పరవళ్లు తొక్కుతోంది. దీంతో అధికారులు బ్యారేజి 70 గేట్లను పూర్తిగా ఎత్తి వరదనీటిని సముద్రంలోకి విడుదల చేశారు.



26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు



హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరిక

హార్బర్‌లో 3వ నెంబర్ హెచ్చరిక

రేపల్లె: బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా మారడంతో భారీ వర్షాలు పడుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా ఉంది. ఈ క్రమంలో నిజాంపట్నం హార్బర్‌లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికను ఎగురవేసినట్లు పోర్టు అధికారులు తెలిపారు. సముద్రం లో వేట చేసే పరిస్థితి లేకపోవడంతో మత్స్యకారులు హార్బర్‌కు చేరారు. మత్స్యకారలు వేటకు వెళ్లరాదని అధికారులు సూచించారు.



చీరాల-బాపట్ల రోడ్డులో నిలిచిన వర్షపు నీరు



సత్తెనపల్లిలోని చల్లా వారి వీధిలో నాగమల్లేశ్వర రావుకు చెందిన గృహం కూలింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

సూపర్ పవర్‌గా భారత్

హర్ ఘర్ తిరంగా ర్యాలీలో కలెక్టర్

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారత్ సూపర్ పవర్ దేశంగా ఎదుగుతోందని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. కలెక్టరేట్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు బుధవారం ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మతో కలిసి కలెక్టర్ హర్‌ఘర్ తిరంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమెరికా, చైనా తర్వాత ఆర్థిక ప్రగతిలో భారతదేశం మూడో స్థానంలో నిలుస్తుందన్నారు. జాతీయ సమైఖ్యతకు చిహ్నంగా ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయజెండాను ఎగురవేయాలన్నారు. ఎమ్మెల్యే వేగేశన మాట్లాడుతూ జెండాపండుగను ప్రతిఒక్కరు జరుపుకోవాలన్నారు. ర్యాలీలో ఇన్‌చార్జి జేసీ గంగాధర్‌గౌడ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, డ్వామా పీడీ విజయలక్ష్మి, డీఎంహెచ్‌వో విజయమ్మ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణసంస్థ పీడీ వెంకటేశ్వరరావు, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దార్ సలీమా పాల్గొన్నారు.



హర్‌ఘర్ తిరంగ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, ఎమ్మెల్యే వేగేశన తదితరులు

స్ట్రయిట్‌కట్ మలుపునకు అనుమతి

రెండు వర్గాల ఆమోదంతో పనులు చేపట్టాలన్న కలెక్టర్

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): కొంతకాలంగా రైతులు, మత్స్యకారుల మధ్య స్ట్రయిట్‌కట్ మలుపు వివాదానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కట్టుగా పరిష్కరించారు. లైన్ డిపార్ట్‌మెంట్,రైతు, మత్స్యకార సంఘసభ్యులతో కలెక్టర్ జె.వెంకటమురళి బుధవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ కాల్వ మలుపుకు అనుమతిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. రెండువర్గాల ఆమోదంతో పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రైతులు, మత్స్యకారులను దృష్టిలో పెట్టుకుని జెట్టి నిర్మాణానికి అనుమతిస్తున్నట్లు చెప్పారు. మత్స్యకారులకు ఇబ్బంది లేకుండా కాల్వను కొంత మేరకు మలుపు తిప్పాలన్నారు. మలుపు వల్ల భూమినష్టపోయిన రైతుకు మత్స్యశాఖ ద్వారా పరిహారం వచ్చేలా చూడాలన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా సీమౌత్ దగ్గర కొంత వెడల్పునకు శాశ్వత పరిష్కారం చేయాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోరారు. ఇరు వర్గాలు ఒక నిర్ణయానికి రావాలని ఎవరికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని చీరాల ఎమ్మెల్యే ఎం.మాలకొండయ్య తెలిపారు. ఈపురుపాలెం స్ట్రయిట్‌కట్ గతంలో రైతుల కోసం నిర్మించారన్నారు. మత్స్యకారుల కోరిక మేరకు గతంలో వారిపై పెట్టిన కేసులను రద్దు చేశామని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్, మత్స్యశాఖ డీడీ గాలిదేవుడు, డ్రెయినేజి ఎస్ఈ మురళికృష్ణ, సర్వేశాఖ ఏడీ కనకరాజు, ఏపీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు ఈఈ రాఘవరెడ్డి, ఆర్డీవోలు పి.గ్లోరియా, చంద్రశేఖర్, తహసీల్దార్‌లు షేక్.సలీమా, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ వెంకటమురళి, ఎస్పీ తుషార్‌డూడి, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, కొండయ్య తదితరులు

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం
- వైసీపీ నేత అంబటి మురళిపై ఫిర్యాదు

సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా **గుండా శివయ్య**
- ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ చంద్రమోహన్

పాత బిల్లులు చెల్లిస్తున్న **కూటమి ప్రభుత్వం**
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

23న వాహనాల వేలం 6

ఆశలు వెల్లి విరిసేలా
- ఆశా వర్కర్లపై కూటమి ప్రభుత్వం వరాల జల్లు
- పూర్తి వేతనంతో కూడిన ఆరునెలల ప్రశూతి సెలవులు
- 62 ఏళ్ళ వరకూ విధులు

బాల్యం ఆరంభ దశలోనే బలమైన పునాది పడాలి
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి

8

అమరావతిలో బసవతారకం హాస్పటల్

భూమి పూజ చేసిన చైర్మన్ బాలకృష్ణ ● హాజరైన స్పీకర్, మంత్రులు

తుళ్లూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : అమరావతిలో బసవతారకం ఇండో - అమెరికన్ హాస్పటల్ నిర్మాణానికి రాజధాని గ్రామం తుళ్ళూరు వద్ద బుధవారం ఉదయం ఆసుపత్రి చైర్మన్ సినీ నటుడు బాలకృష్ణ భూమి పూజనిర్వహించారు. ఈ సందర్భంగా మాటాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాజధానిలో అత్యాధునిక క్యాన్సర్ కేర్ క్యాంపస్ అభివృద్ధి చేస్తోందన్నారు ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ద్వారా భవిష్యత్తులో అధిక నాణ్యత క్యాన్సర్ చికిత్సను ఇతర ప్రాంతాలకు విస్తరించడమే కాకుండా అవసరమైన చోట ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ నిబద్ధతతో పని చేస్తుందన్నారు. 21 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్న ఈ ఆసుపత్రి 500 పడకల సామర్థ్యంతో 750 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నామన్నారు. 2028 నాటికి ఆపరేషన్లు ప్రారంభమవుతాయనే అంచనాతో ఉన్నామన్నారు. రెండో విడతలో ఆసుపత్రిని 1000 పడకలకు పెంచుతామన్నారు. సంస్థకు దాతలు, భాగస్వాములు, శ్రేయోభిలాషులు , కమ్యూనిటీ సభ్యులు అందిస్తున్న నిరంతరాయమైన మద్దతు తెలిపిన అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బాలకృష్ణ అన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శాసనసభ స్పీకర్ సీహెచ్ అయ్యన్న పాత్రుడు, మున్సిపల్ శాఖ మంత్రి పీ నారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, మాదిగ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్, ఉండవల్లి శ్రీదేవి, ఆంధ్ర ప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, చైర్మన్, అమరావతి డెవలెప్మెంట్ కార్పొరేషన్ కమిషనర్ లక్ష్మీ పార్థసారధి, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, డాక్టర్ దత్తాత్రేయుడు నోరి, డాక్టర్ పోలవరపు రాఘవరావు, డాక్టర్ గడ్డం దశరథ రామిరెడ్డి, శ్రీ జెయస్ ఆర్ ప్రసాద్, నారా బ్రాహ్మణి ట్రస్టు బోర్డు సభ్యులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.



శిలాఫలకం వద్ద మాట్లాడుతున్న బాలకృష్ణ, డాక్టర్లు



కాజ కుట్టు శిక్షణా కేంద్రంలో మహిళలతో మాట్లాడుతున్న బ్రాహ్మణి

మంగళగిరిలో **బ్రాహ్మణి**
- చేనేతల సాధక బాధకాలపై ఆరా
- ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు

8

జిల్లాలో.. హై అలర్ట్

(5వ పేజీ తరువాయి)

కలెక్టర్ వెంకటమురళి ప్రకటించారు. కలెక్టరేట్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి టోల్‌ఫ్రీ నెంబరు 1077తో పాటు 08643-220226 కేటాయించారు. రేపల్లె ఆర్డీవో 8648293795, కొల్లూరు 7794894544, భట్టిప్రోలు తహసీల్దార్ కార్యాలయలో 8331913995, 8712655931 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రజలు కంట్రోల్ రూమ్‌లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. పంట కాల్వలతో పాటు డ్రెయినేజీలు పొంగి పొలాలను ముంచెత్తడంతో అన్నదాత గుండె చెరువైంది. చీరాలలోని శాంతినగర్ సమీపంలోని ప్రధాన రహదారి చెరువును తలపించేలా మారింది. తెనాలి-రేపల్లె, చీరాల నియోజకవర్గ పరిధిలోని ఈపూరుపాలెం ప్రధాన రహదార్లపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కారంచేడు పరిధిలోని కొమ్మమూరు కాల్వ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడు అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాల ధాటికి కొల్లూరు మండల పరిధిలోని లోతట్టు గ్రామాల్లోని ఇళ్లను ఇప్పటికే వరద నీరు తాకింది. బుధవారం సాయంత్రం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.44 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో కొల్లూరు మండలంలోని లంక గ్రామాలకు మళ్లీ వరద పోటెత్తే అవకాశాలు ఉన్నాయని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. లంక గ్రామాల ప్రజలను ముంపు భయం వెంటాడుతోంది. ఇప్పటికే అరవింద వారధి వద్ద నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది.



బాపట్ల పోలీసుపెరేడ్ గ్రౌండ్‌లో పెద్దఎత్తున నిలిచిన వర్షపునీరు



వేమూరు : జంపనిలో జలమయమైన సాగు భూములు



నిజాంపట్నం హార్బర్‌లో ఒడ్డుకు చేరిన బోట్లు



రాష్ట్రహోం మంత్రి వంగలపూడి అనితకు వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా పరిస్థితులను వివరిస్తున్న కలెక్టర్ వెంకటమురళి

విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధం

కృష్ణానది వరద విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. పర్యావరణ విపత్తుల నిర్వాహణపై మంత్రి వంగలపూడి అనిత, సీసీఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మి నిర్వహించిన వీక్షణ సమావేశంలో జిల్లాలోని పరిస్థితిపై కలెక్టర్ వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. 50 వేల ఎకరాలు నీటమునిగియన్నారు. బుధవారం రాత్రికి 4లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణా నది నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో 8 సెం.మీ సగటు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురిసిన వర్షం ధాటికి 8 సెం. మీ సగటు నమోదైనట్లు సీపీవో కార్యాలయం తెలిపిం ది. అత్యధికంగా చుండూరు మండలంలో 27, కారం చేడు 15, కొల్లూరు 14, కర్లపాలెం 11, వేమూరు 11, అమృతలూరు 10, బాపట్ల 10, చీరాల 12, వేటపాలెం మండలాల్లో 9 సెం.మీ. వర్షం కురిసింది.

సత్రశాల ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా గుండా శివయ్య

● ఉత్తర్వులు జారీ చేసిన దేవదాయ కమిషనర్ చంద్రమోహన్

రెంటచింతల,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సత్రశాల ఆలయ దేవస్థానం చైర్మన్‌గా జెట్టిపాలెం గ్రామానికి చెందిన గుండా వెంకట శివయ్యను నియమిస్తూ దేవదాయశాఖ కమిషనర్ కే రామచంద్రమోహన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వ్యక్తిగత సహాయకుడు పంగులూరి పుల్లయ్య చెప్పారు. మరో 7 గురు సభ్యులను నియమించారు. కంచనపల్లి బ్రహ్మయ్య, పోట్ల పద్మ, దొడ్డా నారాయణ, సురబి శైలజ, గుమ్మడెల్ల పుష్పావతి, భువనగిరి ఆంజనేయశర్మ, ఎక్స్ అఫీషియో మెంబర్‌గా పూజారి శివయ్య శర్మను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	121, 129 140
చికెన్ విత్ స్కిన్(కిలో)	228.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	238.00

పాత బిల్లులు చెల్లిస్తున్న కూటమి ప్రభుత్వం

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనులు చేసి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారికి పాత బిల్లులు చెల్లించి ఆదుకునేందుకు నిర్ణయం తీసుకున్న మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ఎంఎస్‌ఆర్ ఈజీఎస్ అధికారులు సిబ్బందితో బుధవారం ఉదయం చీఫ్ విప్ కార్యాలయంలో జరి గిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జీవీ పాల్గొని మా ట్లాడారు. 2014-2019 మధ్యకాలంలో సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, కల్వర్టులు, డంపింగ్ యార్డులు, గోకుల షెడ్లు పలు అభివృద్ధి పనులు చేసినవారికి అరాచక వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బిల్లులు చెల్లించక పోవడంతో ఆర్థికంగా నష్టపోయి అనేక ఇ బ్బందులు పడ్డారని తెలిపారు. వారి కష్టాలను నష్టాలను తెలుసుకున్న సీఎం చంద్రబాబు స్పందించి పాత బిల్లులు చెల్లించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. పాత బిల్లులు చెల్లించు టకు వెంటనే వాటి వివరాలు పంపవలసిందిగా ప్రభుత్వం ఆదేశించినట్టు వివరించారు. పల్నాడు జి ల్లాలో మొత్తం 3904 పనులకు రూ.80 కోట్లకు పైగా బిల్లులు చెల్లించాల్సి ఉందని, వినుకొండ నియోజక వర్గంలో జరిగిన 1054 పనులకు సంబంధించి రూ.26 కోట్ల 72 లక్షల బిల్లులు చెల్లించాల్సి ఉంద న్నా రు. సమావేశా నికి పల్నాడు జిల్లా డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి, ఏపీడీ బూసిరెడ్డి, ఎంఎస్‌ఆర్‌ఈ జీఎస్ సిబ్బంది, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

● వైసీపీ నేత అంబటి మురళిపై ఫిర్యాదు

పొన్నూరుటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు మండలం ఆలూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త పౌలు రాజు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పొన్నూరు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పౌలు రాజును బుధవారం రూరల్ పోలీసులు విచారించి స్టేట్మెంట్ రికార్డు చేశారు. ఆలూరు గ్రామానికి చెందిన పౌల్ రాజు అతని భార్య వెంకటేశ్వరమ్మ మధ్య ఇటీవల మనస్పర్థలు వచ్చాయి. దీంతో వెంకటేశ్వరమ్మ ఎస్పీ కార్యాలయంలో సోమవారం జరిగిన పీజీఆర్‌ఎస్ కార్యక్రమానికి వెళ్లి పౌల్‌రాజుపై ఫిర్యాదు చేసింది. అయితే తమ కుటుంబ తగాదాలను రాజకీయ లబ్ధి కోసం వాడుకొని భార్యాభర్తల మధ్య విభేదాల సృష్టించి వీటన్నింటిని స్థానిక ఎమ్మెల్యేకు ఆపాదించేలా వైసీపీ నాయకుడు అంబటి మురళీకృష్ణ ప్రయత్నిస్తున్నాడని పౌలు రాజు పోలీసులకు ఇచ్చిన స్టేట్మెంట్లో ఫిర్యాదు చేశాడు. తన భార్య చేసిన ఫిర్యాదు ఆధారంగా వైసీపీ నాయకుడు అంబటి మురళి రాజకీయపరంగా మాట్లాడిన మాటలను అతని అనుచరుడు అంబటి కృష్ణ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి తన పరువును బజారుకు ఈడ్చాడని ఇది తనను మానసికంగా కుంగ తీసిందని ఆవేదన వ్యక్తం చేస్తూ చీమల మందు తిన్నట్లు పోలీసులకు తెలిపారు. కుటుంబ గొడవలను రాజకీయాల కోసం వాడుకొని వ్యక్తిగతంగా తనను లక్ష్యంగా చేయడం వల్లన ఆత్మహత్యాయత్నానికి పాల్పడినటు పౌలు రాజు వాపోయాడు. అంతేకాకుండా ధనుంజయ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తులు కూడా తమ భార్యాభర్తల మధ్య గొడవలు సృష్టించి విభేదాలు వచ్చేలా వ్యవహరిస్తున్నారని తన చావుకు వీరిదే బాధ్యత అని పోలీసులకు తెలిపాడు. పౌల్ రాజు ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టారు.



పౌల్ రాజు స్టేట్మెంట్ రికార్డు చేస్తున్న రూరల్ పోలీసులు

23న వాహనాల వేలం

గుంటూరు(తూర్పు), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పన్నులు చెల్లించకుండా రవాణా శాఖ అధికారుల దాడులలో పట్టుబడి, నిర్బంధంలో ఉన్న వాహనాలకు ఈ నెల 23న వేలం నిర్వహిస్తున్నట్టు డీటీసీ సీతారామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్‌జీవీ, మోటారు సైకిల్స్, కార్లు, మ్యాక్సీక్యాబ్‌లు మొత్తం 31 వాహనాలను వేలంలో ఉంచుతున్నట్టు తెలిపారు. సంబంధిత యజమానులు, ఫైనాన్షియర్లు చెల్లించాల్సిన పన్నులు, జరిమానా లను 22వ తేదీలోపు చెల్లించి వాహనాలను తీసుకోవాల న్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బొరం క్యూ పార్క్, జనరల్4/1,TTC,థానే బేలాపూర్ రోడ్,మన్సోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTION DATE 21.08.2025, AUCTION PLACE:SHRIRAM FINANCE LTD,12-8-04, 1st Floor, AG COLLEGE ROAD ,BESIDE ANJANEYA SWAMY TEMPLE, Bapatla - 522 101, Guntur (Dist),

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
MRTRUPJ2502080002	ALAPATI SATYANARAYANA	CRKPLPJ2502250002	VENKATESWARA SWAMY BATTU
CRKPLPJ2502080002	VENKATESWARA SWAMY BATTU	RPLL1PJ2411110001	BAJI SHAIK
BPTL1PJ2502120003	GOPALAM SAIKAM		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ జి.వెంకటేశ్వర్లు ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును.కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 13.08.2025 స్థలం: గుంటూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ నందు మార్కెటింగ్ చేయుటకు ఏజెంట్స్ కావలెను. మహిళలకు అవకాశం కలదు. సంప్రః సెల్ నెంబరు : 8309367895. AJG-248612

➡ విశ్రాంత ఉద్యోగులకు, గృహిణిలకు శుభవార్త గుంటూరు నగరంలోని కొటక్ అనుబంధ సంస్థతో కలసి పనిచేయుటకు 10th పాస్, 30సం॥పై వయస్సు వారు కావలెను. సంప్రః 9490127118 AJG-239638

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999 AJB-209468

స్థలం అమ్మకము

➡ నేషనల్ హైవే ప్రక్కన కాజ నందు CRDA అప్రూవల్‌తో 200 గజాలు స్థలం ప్లాట్ నెంబర్ 81 అమ్మకానికి కలదు. ఫోన్ : 9491507198 AJG-248604

జ్యోతిష్యాలయం

➡ శ్రీలక్ష్మీప్రభ జ్యోతిష్యాలయం వాస్తు, జాతకం, జ్యోతిష్యం, విద్యా, వివాహం, విదేశీ ఉద్యోగం, ఆర్థిక, మానసిక, వ్యాపారం, కోర్టు, ఇంటి సమస్యలకు రెమిడీస్, గోర్ల సత్యనారాయణ సిద్ధాంతి, సెల్ : 98491 68310 AJG-248603

FLAT FOR SALE

➡ గుంటూరులో గేటెడ్ కమ్యూనిటీలో 2 & 3 BHK ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్స్, కబోర్డ్స్, సీలింగ్ లైట్స్, ఫ్యాన్స్, బ్యాంక్వెట్ హాల్, యోగా హాల్, సూపర్ మార్కెట్, జిమ్ వంటి సౌకర్యాలతో అమ్మకం. సంప్ర:77949 91455. AJB-306

పోయినవి

➡ సెమిస్టర్ మార్క్స్ మెమోలు పోయినవి. నేను 10/08/2025న లాడ్జి సెంటర్ నుండి ఇంటికి ప్రయాణిస్తున్నప్పుడు, నా Spicer Adventist University, Pune, Maharashtra, సెమిస్టర్ మార్క్స్ మెమోలు (ID : 18321038) పోయాయి.ఎవరైనా కనుగొంటే, దయచేసి క్రింది చిరునామా లేదా ఫోన్ నంబర్‌కు సంప్రదించగలరు. 7-6-59, బొంగరాలబీడు, 5వలైను, గుంటూరు. ఫోన్ : 9100317857 SJA-199

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

CUB సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, తండ్రి కృష్ణమూర్తి, పడమట బజార్, చిన్నగంజాం, పెదగంజాం, ప్రకాశం జిల్లా-523186 (స్వర్గీయ మన్నం కృష్ణమూర్తి రెడ్డి మరియు స్వర్గీయ వెంకటేశ్వరమ్మ న్యాయ వారసుల హోదాలో మరియు అతని వ్యక్తిగత హోదాలో), నం.2) శ్రీమతి నాగేశ్వరమ్మ, భర్త, శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, పడమట బజార్, చిన్నగంజాం, పెదగంజాం, ప్రకాశం జిల్లా-523186. నం.3) కుమారి మన్నం దేవి, తండ్రి. శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, పడమట బజార్, చిన్నగంజాం, పెదగంజాం, ప్రకాశం జిల్లా-523186 వారి నుండి 11-08-2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయిలతో కలిపి 10-08-2025 నాటికి రూ. 1,15,38,202/- (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల రెండు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-ఎ : (శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, తండ్రి కృష్ణమూర్తికి చెందిన ఆస్తులు) ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్-రిజిస్ట్రేషన్, ఒంగోలు మునిసిపల్ ఏరియా, పెల్లూరు గ్రామం, పాత స.నం.81/1ఎ, కొత్త స.నం.81/1ఎ1 లోని ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం గల షెడ్యూల్ ఆస్తి అప్రూవ్ ప్లాన్ ప్లాట్ నం.23 గల స్థలం ఆస్తి యావత్తు సరిహద్దులు: తూర్పు: తాటిపర్తి సుబ్బారెడ్డి విక్రయించిన భూమి- 43 అ.లు, దక్షిణం:మంగంపూడి రామిరెడ్డికి చెందిన ప్లాట్ నం.24-64 అ.లు, పశ్చిమం: 30 అ.ల.వెడల్పు బజార్-40 అ.లు, ఉత్తరం: ఒవిఎస్ శైలజ కుమారి ప్లాట్ నం.22- 063 1/2 అ.లు. 2,646 చ.అ.లు.లేదా 36 గదీలు లేదా 54 చ.అ.లు లేదా 294 చ.గ.లు లేదా 246.96 చ.మీ ఖాళీ స్థల విస్తీర్ణ సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ. 16,00,000/- (రూపాయలు పదహారు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-బి: (శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, తండ్రి కృష్ణమూర్తికి చెందిన ఆస్తులు) ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పేర్నమిట్ట గ్రామ పంచాయతీ, పేర్నమిట్ట గ్రామ, స.నం.183/5బి లోని ఎ.1.73 సెంట్ల విస్తీర్ణం గల షెడ్యూల్ ఆస్తి ప్లాట్ నం.11 గల ఖాళీ స్థలం ఆస్తి యావత్తు సరిహద్దులు: తూర్పు: చెరువు మల్లిఖార్జునశాస్త్రి-52.10అ.లు, దక్షిణం:25 అ.ల వెడల్పు రోడ్-52 అ.లు, పశ్చిమం: బెజవాడ సుబ్బారావు-52.10 అ.లు, ఉత్తరం: సుంకర పద్మజ- 52 అ.లు. 2,709.2 చ.అ.లు.లేదా 301.02 చ.గ.లు లేదా249.8 చ.మీ.లు లేదా 37గదీలు 62 చ.అ.ల స్థల విస్తీర్ణ సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ. 30,00,000/- (రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-సి : (స్వర్గీయ మన్నం కృష్ణమూర్తి రెడ్డి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవారసులు శ్రీ వెంకట నాగేశ్వర రెడ్డికి చెందిన ఆస్తులు) ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్-రిజిస్ట్రేషన్, చిన్నగంజాం మండలం, పెద్దగంజాం పంచాయతీ మరియు గ్రామం, స.నం.607/1, షెడ్యూల్ భూమి మరియు భవనం ఆస్తి యావత్తు సరిహద్దులు: తూర్పు: మన్నం మూర్తిరెడ్డి మరియు ఇతరులకు విక్రయించిన స్థలం-124 లింకులు, దక్షిణం:వాలేటి రామకోటి రెడ్డి భూమి-71 లింకులు, పశ్చిమం:వాలేటి రామకోటి రెడ్డి భూమి-122 లింకులు, ఉత్తరం: రోడ్-84 లింకులుగల 458.30చ.గ.ల స్థల విస్తీర్ణ సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ. 1,50,00,000/- (రూపాయలు ఒక కోటి యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
08-09-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.లు: 9347078104, 8925876329

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు : 1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్టు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.లు.: 9347078104, 8925876329 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి ట్రాన్స్‌ఫర్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 12.08.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
ఆఫీస్ అడ్రస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, శ్రీరామ్ ఎన్క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లైను, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034.

భౌతికంగా స్వాధీనత ప్రకటన రూలు 8(3) (స్థిరాస్తిపై)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" యన్‌సియల్‌టి చెన్నై వారి ఉత్తర్వు ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" లో విలీనమైనది. తర్వాత ది.30-11-2022 నాటి పేరు మార్పునకనుసరించి ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ద్వారా ది.30-11-2022 నుండి వర్తింపుతో "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" యొక్క పేరు "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ అగ్రిమెంట్ నెం. GUNBRTF1809190018 ప్రకారం ఋణగ్రహీతలు : 1) శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లి వెంకటనరసయ్య, హెచ్.నెం.11-198, అయ్యప్ప నగర్, నరసరావుపేట శివారు, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601, 2) వేములపల్లి వెంకటనరసయ్య, తండ్రి : గోపాలరావు, హెచ్.నెం.11-198, అయ్యప్ప నగర్, నరసరావుపేట శివారు, సత్తెనపల్లి రోడ్, నరసరావుపేట, గుంటూరు జిల్లా-522601, 3) వేములపల్లి రమేష్‌బాబు, తండ్రి : కోదండ రామయ్య, డి.నెం.4-19-94, వికాస్ నగర్, 7వ లైను, గుంటూరు-522006, 4) నాగోతు సవిత, తండ్రి : వేములపల్లి వెంకటనరసయ్య, డి.నెం.5-1-16, పాత పల్నాడు రోడ్, నరసరావుపేట (పోస్టు), గుంటూరు జిల్లా-522601, 5) నాగోతు ప్రకాష్‌రావు, తండ్రి : అనంతయ్య, మదర్ థెరిస్సా హాస్పిటల్ (డాక్టర్), గడియారస్తంభం దగ్గర, చిన్న కూరపాలెం పోస్టు, నరసరావుపేట (మండలం), గుంటూరు జిల్లా మీ అందరూ చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.1,21,02,482/- (అక్షరాల ఒక్క కోటి ఇరవైఒక్క లక్షల రెండు వేల నాలుగు వందల ఎనభైరెండు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.30-07-2022న డిమాండు నోటీసు జారీచేయడమైనది.

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున ఈ దిగువ సంతకందారు మా కార్యనిర్వాహకుడి సహాయంతో సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారం దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.06-08-2025 న భౌతికంగా స్వాధీనత తీసుకున్నారు. ఎందుకనగా, దిగువ తెలిపిన తనఖా ఆస్తి ఖాళీ భూమి, కావున అధీకృత అధికారి ఈ రోజు అనగా తేది.06-08-2025 న నేరుగా భౌతికంగా స్వాధీనం చేసుకున్నారని ఋణగ్రహీతలకు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము రూ.1,21,02,482/- (అక్షరాల ఒక్క కోటి ఇరవైఒక్క లక్షల రెండు వేల నాలుగు వందల ఎనభైరెండు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.61 కి చెందిన 276 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.112 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.62 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.61 లోని 276 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.2 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.62 కి చెందిన 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.111 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.63 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.61 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.62 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.3 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, 199/1, 199/2, 200/1ఎ, 200/1బి, 200/2ఎ, 200/2బి, 200/2సి, 200/3, 201, 202/1, 202/2, 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు గుంటూరు, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు గ్రామములోని డి.నెంబర్లు : 230/2, 230/3, 230/4, 230/5, 230/6, 231/1ఎ, 231/1బి, 231/1సి, 231/1డి, 231/2ఎ, 231/2బి మరియు 231/3 నందు అప్రూవ్ లేఅవుట్ లోని యల్.పి.నెం.01/2016/జియన్‌టి లోని ప్లాట్ నెం.63 కి చెందిన 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటిస్థలమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.110 లోని స్థలము, దక్షిణం: ప్లాట్ నెం.64 లోని స్థలము, పడమర : 40 అ॥ల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.62 లోని స్థలము. పైన తెలిపిన హద్దుల మధ్యగల శ్రీ వైష్ణవి టౌన్‌షిప్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన "శ్రీవారినిలయం" లేఅవుట్ లో ప్లాట్ నెం.63 లోని 150 చ॥గ॥ల విస్తీర్ణముగల ఖాళీ ఇంటి స్థలము మాత్రమే. (ఈ ఆస్తి నల్లపాడు యస్.ఆర్.ఒ. లోని దస్తావేజు నెం.1307/2016 ప్రకారం కలదు).

ఐటమ్ నెం.4 : గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, పొత్తూరు గ్రామము, మొత్తం డి.నెంబర్లు : 191/1బి, 191/1సి, 191/1డి, 191/1ఇ, 191/1యఫ్, 191/2, 191/3, 192/బి, 193/2, 194, 195/1బి, 195/2, 198/1, 198/2ఎ, 198/2బి, 198/3, 198/4, [illegible]

[illegible]

తేది : 06-08-2025, ప్రదేశం : గుంటూరు — సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె


బాపట్ల మండలంలో నీటమునిగిన పొలాలను రైతులు, నాయకులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

నీటమునిగిన పొలాలు పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : భారీవర్షాలతో నీట మునిగిన వరి పొలాలను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ బుధవారం పరిశీలించారు. మండలంలోని కంకటపాలెం, చెరువుజమ్ములపాలెం గ్రామాలలో వెదపెట్టిన పొలాలు మొత్తం జలమయమై కనిపించటంతో రైతులు కన్నీరుతో ఎమ్మెల్యేకు సమస్యలు వివరించారు. ముంపు సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఆయా ప్రాంతాలలో ముంపు గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, సొసైటీ ఛైర్మన్ నక్కల వీరరాఘవయ్య, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ రావిపూడి నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు యంత్రాంగం అప్రమత్తం కావాలి : ఎస్పీ



బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. ఈ విషయమై బుధవారం ఆయన మాట్లాడుతూ చప్టాలు, కల్వర్టులపై నుంచి ప్రమాదస్థాయిలో వరదనీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్ళే ప్రయత్నం చేయవద్దన్నారు. ఎగువ నుంచి వస్తున్న వరదనీటి ఉధృతి కారణంగా ప్రకాశం బ్యారేజి నుండి దిగువకు భారీగా వరదనీటిని విడుదల చేస్తున్నారని తెలిపారు. అందువల్ల కృష్ణానది పరివాహక లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు పోలీసుశాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. తక్షణం పోలీసు సహాయం అవసరమైతే 100/12 టోల్‌ఫ్రీ నెంబర్లకు డయల్ చేయాలన్నారు. వరదనీరు ప్రవహిస్తున్న ప్రదేశాలలో, లోతట్టుప్రాంతాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సమాచారం సేకరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వాగులు, వంకలు పొంగి కల్వర్టులు, చప్టాలపై నీరు ప్రవహిస్తుంటే వాటిపై నుంచి రాకపోకలు నిలిపివేయాలన్నారు. ఇంకా భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్నిశాఖల అధికారులను సమన్వయం చేసుకొని ప్రజలకు తక్షణ సహాయం అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.

జలదిగ్బంధంలో లోతట్టు ప్రాంతాలు

● తక్షణ చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులు


ఫ్యాడిసన్‌పేట లేఅవుట్‌లో నీటమునిగిన జగనన్నకాలనీ పరిశీలిస్తున్న కమిషనర్ జి.రఘునాథరెడ్డి

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలు కారణంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయి. కర్లపాలెం రోడ్డులోని డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా ఉన్న మాదాల నారాయణస్వామి కాలనీ మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకుంది. ప్రజలు బయటకు వచ్చే అవకాశం కూడా లేకుండా పోయింది. అదేవిధంగా ఫ్యాడిసన్‌పేట లేఅవుట్‌లోని జగనన్నకాలనీ చుట్టూ నీరు చేరింది. ఈప్రాంతంలో నీరు బయటకు పంపించేందుకు అధికారులు చర్యలు చేపట్టగా పొలాల్లో నీరు కాలనీలోకి ఎదురు ప్రవహిస్తున్నది. దీంతో అధికారులు వర్షం తగ్గే వరకు ఆగిఉండాల్సిందేనన్నారు. అదేవిధంగా శారదాపురి కాలనీ, వెన్నెలకంటినగర్, ఫ్యాడిసన్‌పేట, డ్రైవర్స్‌కాలనీ, రామకృష్ణాపురం, రాజీవ్‌గాంధీకాలనీ తదితర ప్రాంతాలలో వర్షపునీరు పెద్ద ఎత్తున నిలిచింది. దీంతో మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సిబ్బందితో కలిసి జేసీబీ ద్వారా కచ్చా కాల్వలు తవ్వించి నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఇంజన్‌లు, మోటర్లు పెట్టి నీటిని బయటకు మళ్ళిస్తున్నారు. కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు సి.హెచ్.కరుణ, సయ్యద్ నజీర్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుపేరేడ్‌గ్రౌండ్‌లో వర్షపు నీరు

● స్వాతంత్ర్య వేడుకలకు ఆటంకం

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షంతో జిల్లా పోలీసు కార్యాలయ దగ్గర పోలీసుపేరేడ్‌గ్రౌండ్‌లో పెద్ద ఎత్తున నీరు నిలిచింది. వర్షపునీరు బయటకు వెళ్ళే పరిస్థితి కనిపించటం లేదు. కొద్దిరోజులుగా ఇక్కడ స్వాతంత్ర్య సంబరాలు నిర్వహించాలని పెద్దఎత్తున అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పేరేడ్‌గ్రౌండ్ మొత్తం శుభ్రం చేసి అలంకార ఏర్పాట్లు చేస్తుండగా భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల గ్రౌండ్ మొత్తం నీటితో నిండిపోయింది. ఈనేపథ్యంలో ఇక్కడ స్వాతంత్ర్య వేడుకలు చేయటానికి ఆటంకం ఏర్పడింది. దీంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించినట్లు తెలిసింది.

పాండురంగాపురం రోడ్డులోని గుంతలకు మరమ్మతులు

ఎఫెక్ట్


గుంతలను మట్టితో పూడుస్తున్న చిత్రం

బాపట్లరూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పాండురంగాపురం రోడ్డులోని గుంతలకు అధికారులు మరమ్మతులు చేయించారు. 'తటాకాలను తలపిస్తున్న రోడ్లు.. వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో బుధవారం కథనం వెలువడింది. దీంతో స్పందించిన బాపట్ల మండల డిప్యూటీ ఎంపీడీవో జి.రామకృష్ణ పాండురంగాపురం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో భారీగా ఏర్పడిన గుంతలలో ట్రాక్టర్‌ల ద్వారా మట్టిని పోయించి మరమ్మతు పనులు చేశారు.

పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్‌లు పంపిణీ

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి బుధవారం పారిశుధ్య కార్మికులకు రెయిన్‌కోట్‌లు పంపిణీ చేశారు. వర్షాకాలంలో కార్మికుల ఆరోగ్యం దృష్ట్యా వీటిని ధరించి విధులు నిర్వహించే సౌలభ్యం కోసం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, ఆర్‌వో జబ్బార్, శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు సీహెచ్ కరుణ, సయ్యద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తిని చాటుకున్న మానవహక్కుల కమిషన్ సభ్యురాలు


హర్‌ఘర్ తిరంగా ఫొటోఫ్రేమ్‌లో జాతీయ పతాకాన్ని పట్టుకొని జాతీయ మానవహక్కుల కమిషన్ సభ్యురాలు ఎస్.విజయభారతి

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు ఎస్.విజయభారతి బుధవారం కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో ఏర్పాట్లు, పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హర్‌ఘర్ తిరంగా ఫొటోఫ్రేమ్ వద్ద జాతీయ పతాకాన్ని పట్టుకొని దేశభక్తిస్ఫూర్తిని చాటారు.

ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ధర్నా

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి పిలుపుమేరకు బుధవారం కొత్త బస్టాండ్ ఎదుట అసోసియేషన్ నాయకులు ధర్నా చేశారు. పీఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి, ఐఆర్ ప్రకటించాలి, విశాఖస్టీల్‌ప్లాంట్ డిపోను తరలించు ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి, గవర్నర్‌పేట-2 డిపోకు చెందిన 4.15 ఎకరాలభూమిని లూలు సంస్థకు ఇచ్చే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.నాగేశ్వరరావు, పి.మురళిరాము, బి.ప్రసాద్, ఎం.కోటేశ్వరరావు, అన్నం రామ్మోహనరావు, పి.పెంచలయ్య, ఎస్‌జివి.ప్రసాద్, బి.జగన్మోహనరావు, వై.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీడని వర్షం... తీరని నష్టం

● ముంపునకు గురైన పొలాలు
● పరిశీలించిన వ్యవసాయాధికారులు


బాపట్ల మండలంలో నీటమునిగిన వెద వరి పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ కె.ధనరాజు, ఏవో కె.శారద తదితరులు

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షంతో రైతులకు తీరని నష్టం జరిగింది. జూలై, ఆగస్టు నెలల్లో సాగు చేసిన 25 రోజుల నుంచి 30 రోజుల వయస్సు గల వరి పైర్లు నీటమునిగాయి. కర్లపాలెం మండలంలో 2512, కొల్లూరు మండలంలో 410, అమర్తలూరులో 4978, బాపట్లలో 2320, చుండూరులో 4,500, రేపల్లెలో 150, చెరుకుపల్లిలో 202 హెక్టార్లలోని వరి పైరు నీటమునిగింది. అదేవిధంగా మెట్ట సాగు చేస్తున్న వేరుశనగ పైరు కూడా పలుచోట్ల దెబ్బతింది. ఏడీఏ కె.ధనరాజు, మండల వ్యవసాయాధికారి కె.శారద సిబ్బందితో కలిసి నీట మునిగిన పొలాలను బుధవారం పరిశీలించారు. బాపట్ల మండలంలో అప్పికట్ల, జమ్ములపాలెం, ఈతేరు, కంకటపాలెం, గుడిపూడి, పూండ్ల గ్రామాలలో 5,800 ఎకరాలు నీటమునిగినట్లు గుర్తించారు.

బాపట్ల మండలంలో...


మరుప్రోలువారిపాలెం గ్రామ పంట పొలాల్లో నీట మునిగిన వరి పంట

బాపట్లరూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలంలో దాదాపు 80 శాతం మంది రైతులు తమ పంట పొలాల్లో వెదపద్ధతిలో వరి పంటను వేశారు. కేవలం రెండురోజులు కురిసిన భారీవర్షాలకు పంటపొలాల్లో నీరు నిలిచి వరిపంట మొత్తం గంగార్పణమైనది. చెరువుజమ్ములపాలెం, మరుప్రోలు గ్రామపంటపొలాల్లో వరిపంట నీటిపై తేలాడుతూ ఉన్నవి. అదేవిధంగా మండలంలో గోంగూర, చిక్కుడు, బెండ మొక్కలు నీటిలో మునిగిపోయాయి. పూలసాగుకు ప్రసిద్ధి గాంచిన వెదుళ్ళపల్లి గ్రామ పంట పొలాల్లో బంతిపూవ్వ మొక్కలు నీటిలో మునిగిపోయాయి.

కర్లపాలెం మండలంలో...

కర్లపాలెం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాగాణి, నల్లరేగడి, ఇసుక భూములలోసైతం నలుదిక్కుల వర్షపునీరు చేరి పొలాలన్ని చెరువులు, నదులను తలపిస్తున్నాయి. మండలంలో వేరుశనగ, పచ్చిమిర్చి, వరిపైరు, వరినార్లు సైతం నీటమునిగి రైతాంగానికి తీవ్ర నష్టాన్ని కలిగించాయి. అన్నిగ్రామాలలో అంతర్గత రహదార్లు కర్లపాలెం, పెదగొల్లపాలెం, గణపవరం, పలుగ్రామాలలో వర్షపునీటితో మునిగిపోయాయి. కర్లపాలె నుంచి పెదపులుగువారిపాలెం వెళ్ళే ప్రధాన రహదారిపై ప్రయాణిస్తూ ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. కర్లపాలెం మండలంలో 11.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని తహసీల్దార్ షాకీర్ పాషా తెలిపారు.


కర్లపాలెంలో నీటమునిగిన వరిపైర్లు

రేపల్లె మండలంలో...

రేపల్లె, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : తీరప్రాంతంలో ఎడతెరిపిలేని వర్షం కారణంగా పంట పొలాలన్నీ జలమయమై రహదారులు నిండా వర్షపునీరు చేరటంతో తీరప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈదురుగాలులతో కూడిన వర్షం పడటంతో విద్యుత్‌కు తీవ్రఅంతరాయం ఏర్పడింది. రేపల్లెలోని పద్మాటాకీస్‌రోడ్డు, ప్రకాశం రోడ్డు, లోతట్టుప్రాంతాలైన 24వ వార్డు, 2వ వార్డు రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. వర్షం దాటికి వెదసాగు చేసిన పైరు మొత్తం మునిగింది. ఇప్పటికే ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల లోపు పెట్టుబడి పెట్టామన్నారు. దీనికి మరలా విత్తనాలు చిమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందంటూ రైతులు తెలుపుతున్నారు.


నిజాంపట్నం ప్రాంతంలో జలమయమైన పంట పొలాలు

వేమూరు మండలంలో...

వేమూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : వేమూరు, చుండూరు మండలాల పరిధి గ్రామాల్లో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పంట చేలు జలమయమయ్యాయి. ఎటు చూసినా తటాకాలుగా మారాయి. నిన్న, మొన్న నాటిన సాధారణ నాట్లు, వెదనాట్లు 20 రోజుల నాడు నాటిన వెదనాట్లు నీటిలో మునిగిపోయాయి. అనేక చోట్ల గట్లు తెగి కాల్వల నుంచి ప్రవహించే సాగునీరు వర్షపు నీరు మురుగునీరు కలిసి చేలలో పూర్తిగా స్తంభించాయి. పల్లపు ప్రాంతాలు పూర్తిగా మునిగాయి. మెరక ప్రాంతాలలోని చేలలో నాటిన నాట్లకు వర్షం ఎంతో దోహదపడింది. రైతులు చేలలో నిలిచిన నీటిని బయటకు పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

కొల్లూరు మండలంలో...

కొల్లూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షం బీభత్సం సృష్టించింది. అల్పపీడన ప్రభావంతో మంగళవారం రాత్రి కొల్లూరు మండలంలో కురిసిన భారీ వర్షానికి మాగాణి భూములు చెరువులను తలపిస్తున్నాయి. ఆయా భూముల్లో వేసిన వరి పైర్లు మచ్చుకైన కనిపించకుండా ముంపునకు గురయ్యాయి. లంక గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వాణిజ్య పంటలు వర్షం ధాటికి చెల్లాచెదురయ్యాయి. కంద పంట భారీ వర్షానికి చెల్లా చెదురై నేలవాలిపోయింది. పసుపు, దొండ, బొప్పాయి, అరటి తోటల్లో వర్షపు నీరు భారీగా నిలిచింది. బుధవారం కొంత మేరకు వర్షం ఛాయలు లేకపోయినప్పటికీ సాయంత్రం నుంచి మళ్లీ వర్షం మొదలు కావడంతో మాగాణి భూముల్లో వేసిన వరి పంటతో పాటు లంక గ్రామాల్లో వాణిజ్య పంటలు కూడా ఉరకెత్తి దెబ్బతినిపోయే అవకాశాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు వర్షం ధాటికి రోడ్లన్ని జలాశయాలను తలపించాయి. కొల్లూరులోని తెనాలి-రేపల్లె ప్రధాన రహదారిపై గౌడపాలెం వద్ద మోకాలి లోతు నీరు నిలవడంతో ద్విచక్ర వాహనదారులు ఆ నీటిలో వెళ్లేందుకు పలు ఇబ్బందులకు గురయ్యారు. వర్షం ఉధృతికి మురుగు కాల్వలు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాల్లోని గృహాలను ముంచెత్తాయి.

● భారీ వర్షానికి ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో వర్షపు నీరు భారీగా నిలిచింది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కొల్లూరు ఎస్సీ కాలనీలోని బీఎఫ్ఎస్ పాఠశాలలో వర్షపు నీరు నిలిచింది. పాఠశాల ప్రాంగణంతో పాటు పాఠశాలకు వెళ్లే దారులు సైతం నీరు నిలవడంతో విద్యార్థులు ఆ నీటిలో నుంచే పాఠశాలలోని తరగతి గదులకు వెళ్లాల్సిన పరిస్థితి తలెత్తింది. పాఠశాలలోని పల్లపు తరగతి గదుల కూడా నీరు చేరింది. విద్యాశాఖాధికారులు స్పందించి వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరారు.

చుండూరు మండలంలో...


చినపరిమి-చుండూరు మార్గంలో నీటి మునిగిన భూములు

చుండూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ఖరీఫ్‌లో వరి సాగవుతున్న మండలంలోని 24 వేల ఎకరాలలోని పంట భూములు నీట మునిగాయి. వేసిన వెదసాగు పూర్తిగా దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చుండూరు, చినగాదెలవర్రు, చినగాదెలవర్రు, కార్మూరువారిపాలెం, మోదుకూరు, వలివేరులలో పల్లపు భూముల్లో చేరిన వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక విచారం వ్యక్తం చేస్తున్నారు.

అమృతలూరు మండలంలో...

అమృతలూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : అల్పపీడన ద్రోణి కారణంగా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగి తటాకాలను తలపిస్తున్నాయి. వేసిన నాట్లు కూడా నీటి మునిగిపోయాయి. వెద నాట్లు వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీనికి తోడు కాల్వల్లో నీటి ప్రవాహం ఉధృతంగా ఉండటంతోపాటు, వర్షాల ధాటికి కనీవినీ ఎరగని రీతిలో నీటి ప్రవాహం పెరగడంతో పలు చోట్ల కాల్వలకు గండ్లు పడే స్థితిలో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితిల్లో నీరు బయటకు పోవడానికి సుమారు వారం రోజులు పట్టే పరిస్థితి ఉందని దీంతో నాట్లు, వెద నాట్లు వేసిన రైతులు ఆందోళన వ్యక్త పరుస్తున్నారు.


అమృతలూరు మండలం యలవర్రులో నీట మునిగిన పొలాలు

పిట్టలవానిపాలెం మండలంలో...

పిట్టలవానిపాలెం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాలకు మండలంలోని వెదపద్ధతిలో వరినాట్లు వేసుకున్న రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు పంపొలాలలోని నీటిని బయటకు తరలిస్తే కొంత ప్రమాదం నుండి తట్టుకోవచ్చునని మండల వ్యవసాయశాఖాధికారి సి.హెచ్.సత్యానంద్, విస్తరణాధికారి సుదర్శనరావులు రైతులకు సూచించారు. కోమలి, భవనవారిపాలెం, సంగుపాలెం కోడూరు, అలకాపురం, అల్లూరు,పిట్టలవానిపాలెం, మంతెనవారిపాలెం, చందోలు, పోతనకట్టవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామాలలో నాట్లు వేసేందుకు సాగు చేసిన వరి నారు దెబ్బ తినే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


నీట మునిగిన వరి పొలాలను పరిశీలిస్తున్న సుదర్శనరావు తదితరులు

వరదపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో

కొల్లూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదికి వరద వచ్చే అవకాశాలు ఉండటంతో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి సూచించారు. కొల్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, లంక గ్రామాల్లో వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, రోగుల వివరాలు సేకరించాలన్నారు. వరద పరిస్థితిని బట్టి వారిని పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే చేసుకోవాలని సూచించారు. అనంతరం లంక గ్రామాల్లో పర్యటించి విపత్తు గురించి అక్కడ ప్రజలతో మాట్లాడి అధికారులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహారావు, మండల స్థాయి అధికారులు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్డీవో రామలక్ష్మి

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భట్టిప్రోలు (కొల్లూరు), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు సూచించారు. మండల పరిధిలోని పెదలంక, పెసర్లంక గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది తక్షణ సహాయ చర్యల్లో భాగంగా సురక్షిత ప్రాంతాలను గుర్తించాలని చెప్పారు. గ్రామ సచివాలయ అధికారులు విధుల్లో అలసత్వంగా ఉండరాదని, వరద ఉధృతి ఉన్న కారణంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, విద్యుత్ శాఖాధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డీటీ శాంతలక్ష్మి, ఆర్ఐ శివరామకృష్ణ, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

కరకట్ట గ్రామాల ప్రజలు...

రేపల్లె, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : కృష్ణానదికి వరద పోటెత్తటంతో ప్రకాశం బ్యారేజీ వద్ద దిగువకు నీటిని విడుదల చేయటంతో కృష్ణా కరకట్ట వెంట ఉన్న గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని పెనుమూడి కృష్ణానదిని బుధవారం సందర్శించి వరద ఉధృతిపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ పెనుమూడి, పల్లెపాలెం, మైనేనివారిపాలెం, లక్ష్మీపురం, రాజుకాల్వ, లంకేవానిదిబ్బ, గ్రామాల్లో రెవెన్యూ సిబ్బందిని ఏర్పాటు చేసి వరద ఉధృతిపై సమాచారాన్ని తీసుకుంటున్నామన్నారు. ఆర్ఐ రాంబాబు, సెక్రటరీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292


సమావేశంలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అభివృద్ధి పనులకు ఉపాధి నిధులు దోహదం

● ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : అభివృద్ధి కార్యక్రమాలకు ఉపాధి నిధులు ఎంతగానో దోహదపడుతున్నాయని, నిధులు దుర్వినియోగం కాకుండా అధికారులు శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ స్థాయి ఉపాధి నిధుల వినియోగంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో అవసరాలకు సంబంధించిన పనులకు అంచనాలతో కూడిన ప్రతిపాదనలను పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ డీఈ కృష్ణారెడ్డి, ఉపాధి పనుల పీడీ విజయలక్ష్మి సంవత్సర కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన పనులు, నిధుల వినియోగాలను నివేదికల ద్వారా వివరించారు. ఆనందబాబు మాట్లాడుతూ, తిరిగి మినీ గోకులాల ఏర్పాటుకు అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని తెలిపారు. శ్మశాన వాటికల మరమ్మతుల నిమిత్తం ఒక్కొక్క దానికి రూ.8 లక్షల అంచనాలు వేస్తూ ప్రతిపాదనలను తయారు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఐదు మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు సంబంధించిన సిబ్బంది హాజరయ్యారు.

పంట కాల్వలో దిగబడిన స్కూల్ బస్సు


పంట కాల్వలోకి దిగబడిన స్కూల్ బస్సు

కొల్లూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పంట కాల్వలో ఓ విద్యా సంస్థ బస్సు దిగబడటంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కొల్లూరు శివారులో బుధవారం తెనాలి-రేపల్లె ప్రధాన రహదారిపై ఓ విద్యా సంస్థ బస్సు రివర్స్ చేసే క్రమంలో అదుపుతప్పి పంటకాల్వలో దిగబడింది. దీంతో బస్సు రోడ్డుకు సగం పైగా ఆక్రమించడంతో తెనాలి, రేపల్లె ఇరు వైపులా వచ్చే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎట్టకేలకు ట్రాక్టర్ సాయంతో బస్సును బయటకు లాగి ట్రాఫిక్ పునరుద్దరించడంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. గంటకు పైగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగ బైక్ ర్యాలీ

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : భారతీయ జనతాపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొండారెడ్డి అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆజాదీక అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం హర్‌ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. స్టూవర్టుపురం దగ్గర నుంచి బాపట్ల రైల్వేస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ పింగళి వెంకయ్య విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం మహాత్మాగాంధీరోడ్డు మీదగా పాతబస్టాండ్, కొత్తబస్టాండ్, గడియారస్తంభంసెంటర్, ఆంజనేయస్వామి దేవాలయం వరకు ర్యాలీ చేశారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు బ్రహ్మాండం బాలనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు నక్కా పేరెరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కాకర్ల వెంకటేశ్వరరావు, కొత్రా వెంకటరామకృష్ణ, జిల్లా మాజీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ విజయవంతం చేయాలి

కొల్లూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ట్రాక్టర్ విజయోత్సవ ర్యాలీని విజయవంతం చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ బుధవారం సూచించారు. నియోజకవర్గ కేంద్రం వేమూరులో గురువారం జరిగే విజయోత్సవ ర్యాలీకి మండల, గ్రామాల నుంచి రైతులు తమ ట్రాక్టర్లతో 8.30 గంటలకు కొల్లూరు నుంచి ర్యాలీగా వేమూరు చేరుకోవాలన్నారు.

నడింపల్లి సీసీ రోడ్డుకు రూ.10 లక్షల గ్రాంటు


సీసీరోడ్డును ప్రారంభిస్తున్న అనగానిశివప్రసాద్

చెరుకుపల్లి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి) : నడింపల్లి గ్రామంలో ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ గ్రాంట్ ద్వారా రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, రేపల్లె మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గోగినేని వసుధ వెంకటసుబ్బారావు, గూడవల్లి సాగునీటి సంఘాల అధ్యక్షుడు గోగినేని రామాంజనేయులు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొడాలి తలపసాయి, టీడీపీ నాయకులు మల్లాది రామకృష్ణ, పులికొండలు తదితరులు పాల్గొన్నారు.

నగరం మండలంలో పారిశుధ్య కార్యక్రమాలు

నగరం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : డెంగీ, మలేరియాను వ్యాప్తి చెందించే దోమలను అంతమొందించటం ద్వారానే విషజ్వరాలను అరికట్టగలిగామని మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని 27 పంచాయతీలలో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీలో దోమల నివారణకు ఫాగింగ్, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ చల్లుతున్నామని వివరించారు. ప్రతి పంచాయతీలోను పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిసారించాలని సచివాలయ కార్యదర్శులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్రోద్యమ స్ఫూర్తి కనపర్తి : డాక్టర్ సాయిబాబు

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : మహిళలలో చైతన్యాన్ని రగిలించి వారి స్వాతంత్రోద్యమంలో భాగస్వాములను చేసిన కనుపర్తి వరలక్ష్మమ్మ మహాత్మాగాంధీ శిష్యురాలిగా జీవితాంతం నేత చీరలే ధరించారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అన్నారు. వరలక్ష్మమ్మ 47వ వర్ధంతి కార్యక్రమాన్ని శీలంవారిపాలెంలోని ఆమె విగ్రహం వద్ద బుధవారం నిర్వహించారు. ఆమె విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మానందం, అధ్యాపకులు అనీల్‌కుమార్, జగదీష్, కిరణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పిట్టలవానిపాలెం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం బాపట్ల డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల ప్రత్యేకాధికారి సీహెచ్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం మండలస్థాయి అధికారులు, అన్నిగ్రామపంచాయతీల కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వర్షాల కారణంగా గ్రామ పంచాయతీలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులు, తాగునీరు, పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు ప్రభలకుండా సంబంధితశాఖాధికారులు ముందస్తు చర్యలపై సూచనలు జారీ చేశారు. తహసీల్దార్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రెండు రోజులు భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండలస్థాయి అధికారులు, సిబ్బంది అందుబాటు ఉండాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎ.ఎలీషాబాబు, చందోలు మెడికల్ ఆఫీసర్ చంద్రిక, పలువురు శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి అలవర్చుకోవాలి

బాపట్ల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తి నేటి తరం అలవర్చుకోవాలని సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు కాగిత శ్రీహరిరావు అన్నారు. సాహితిభారతి ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ సౌజన్యంతో బుధవారం క్విట్ ఇండియా ఉద్యమం గురించి పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సభలో సీనియర్ సిటిజన్స్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ, గ్రో సంస్థ అధినేత బందాబాబు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ కోశాధికారి బొలగాని వెంకటేశ్వర్లు, దివి శ్రీనివాసమూర్తి, కామరాజు కాళీదాసు, జీవీ సుబ్రహ్మణ్యం, ప్రజాకవి డాక్టర్ శ్రీనివాస్, జేవీ కృష్ణారావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, గుప్తా తదితరులు పాల్గొన్నారు.


రొంపిచర్ల : మునమాక వద్ద చప్టాను తాకుతూ ప్రవహిస్తున్న వర్షపు నీరు

వర్ష బీభత్సం

● జిల్లావ్యాప్తంగా ముంచెత్తిన వాన
● కుంభవృష్టితో జన జీవనం అస్తవ్యస్తం
● ఉప్పొంగిన వాగులు.. స్తంభించిన రాకపోకలు
● లోతట్టు ప్రాంతాలు సహా పలు గ్రామాలు జలదిగ్బంధం


పెదకూరపాడు: కంభంపాడు వాగు వద్ద అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ అరుణ్ బాబు


పెదకూరపాడు వద్ద కోతకు గురైన రహదారి


పిడుగురాళ్ల: కోనంకి వెళ్లే చప్టాపై వరద ఉధృతిని పరిశీలించిన పోలీసు, రెవెన్యూ అధికారులను కాపలాగా వుంచిన తహసీల్దార్ మధుబాబు

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్) గంట... రెండు గంటలు కాదు. ఏకంగా ఐదారు గంటలకు పైగా జిల్లా అంతటా వర్షం కుంభవృష్టిగా కురిసింది. ఎడతెరపి లేకుండా మంగళవారం రాత్రి 10 గంటలకు మొదలుకొని బుధవారం వేకువజాము వరకు వర్షం కురవడంతో దాని ప్రభావం జిల్లాపై తీవ్రంగానే చూపించింది. ఒక్క రాత్రిలోనే నెల అంతటా కలుపుకుని కురిసే వర్షం పడటంతో వరద పోటెత్తింది. ఎటు వీలుంటే అటు ఉధృతంగా ప్రవహించి లోతట్టు, నివాస ప్రాంతాలను నీట ముంచేసింది. అమరావతిలో రికార్డు స్థాయిలో 165.5 మీమీ వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, గ్రామాలలకు సంబంధాలను తెంచేసింది. లోలెవల్ చప్టాల వద్ద వరద రోడ్డు పైకి చేరి ప్రవహించడంతో ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం, బుధవారం కురిసిన వర్షం జిల్లాపై తీవ్ర ప్రభావాన్నే చూపించింది. పట్టణ ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపింది. పలు ప్రధాన మార్గాల్లోని రోడ్లపై నడుం లోతు పైగా వర్షం నీరు చేరి గంటల తరబడి నిలబడిపోయింది. దీంతో వాహనాల రాకపోలకు ఆటంకం కలిగింది. గుంటూరు, నరసరావుపేట, బాపట్లతో పాటు పలు పట్టణాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు కూడా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బుధవారం ఉదయం కార్యాలయాలకు వచ్చిన ఉద్యోగులు, సందర్శకులు లోనికి వెళ్లేందుకు కూడా వీలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

స్తంభించిన రాకపోకలు

గుంటూరు అమరావతి రోడ్డులో లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహించి రోడ్డు పైకి చేరడంతో ఆ మార్గంలో వాహనాలను నిలిపేశారు. పోలీసులు, పంచాయతీ అధికారులు ఇరువైపులా పహారా కాసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కారణంగా ఉదయం హైకోర్టు, సచివాలయానికి ఉద్యోగులు విధులకు హాజరు కాలేకపోయారు. పెద్దపరిమి వద్ద కోటేళ్ల వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాజధానికి రాకపోకలు నిలిచాయి. జాతీయ రహదారిపై కాజా టోల్‌ప్లాజా వద్ద వరదనీరు మూడు అడుగుల ఎత్తులో ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది. పెదకాకానిలోని నంబూరులో తాగునీటి చెరువు కట్ట తెగిపోవడంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. పాలడుగు వద్ద వాగు కూడా రహదారిపై ప్రవహిస్తున్నది. ప్రకాశం బ్యారేజీకి అంతకంతకూ పెరుగుతున్న వరద లంక గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కరకట్టలు బలహీనంగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలను మరింత కలవరపాటుకు గురిచేస్తోంది.

తప్పిన ప్రమాదాలు..

● మేడికొండూరు మండలంలోని విశదల వద్ద కొండవాగు ఉధృతికి ఎన్‌ఆర్‌ఐ కళాశాల వద్ద పార్కింగ్ చేసి ఉన్న కారు కొట్టుకుపోయింది. అందులో ఎవరూ లేకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.

రైళ్లకు కాషన్ ఆర్డర్

భారీవర్షాలతో రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. గుంటూరు-తెనాలి మార్గంలో 14వ నంబరు వంతెన వద్ద వరదనీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్లకు తగ్గించారు. అలానే పిడుగురాళ్ల - బెల్లంకొండ మధ్య 59వ నంబరు వంతెన వద్ద వరద ఉధృతంగా ఉండటంతో రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్లకు తగ్గించారు.


జలకళతో ఎత్తిపోతల జలపాతం

కృష్ణానదిలో పెరిగిన వరద

● ప్రాజెక్టుల నుంచి దిగువనకు నీటి విడుదల

విజయపురిసౌత్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో కృష్ణమ్మ ఉరకలెత్తి ప్రవహిస్తోంది. ఎగువ ప్రాజెక్టుల నుంచి పోటెత్తుతోన్న వరదతో శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 2,28,141 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో బుధవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. జలాశయ నీటి మట్టం 588.90 అడుగులు ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28,754, కుడి కాల్వ ద్వారా 4050, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, 4 క్రస్ట్ గేట్లను 10 అడుగులు, 22 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,34,850 క్యూసెక్కులు, మొత్తం ఔట్ ఫ్లోగా 2,69,445 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ఎత్తిపోతలకు జలకళ

విజయపురిసౌత్: భారీ వర్షాలతో మాచర్ల మండలంలోని పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలకళను సంతరించుకుంది. వాగులు, అటవీ మార్గాల ద్వారా వరదనీరు ఎత్తిపోతల జలపాతానికి చేరుకుంది. దీంతో 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు దుముకుతూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. జలపాతం అందాలను చూసేందుకు పర్యాటకులు ఎత్తిపోతలకు చేరుకుంటున్నారు.

పులిచింతలకు 2,75,166 క్యూసెక్కులు

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 10 క్రస్ట్‌గేట్లను 3.5 మీటర్లు, 6 గేట్లను 3.0 మీటర్లమేర ఎత్తి పులిచింతలకు 275166 నీటిని విడుదల చేస్తున్నట్లు ఎస్ఈ వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం తెలిపారు. సాగర్ నుంచి 236874 క్యూసెక్కుల నీరొస్తుందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 74.80 మీటర్ల మేర నీరుంది. విద్యుదుత్పత్తిని నిలిపి వేశామన్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

తాడేపల్లి టౌన్: ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి బుధవారం సాయంత్రం 6 గంటలకు 3 లక్షల 63 వేల 438 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదైంది. కాగా రాత్రి 7 గంటలకు 3 లక్షల 97 వేల క్యూసెక్కుల వరద నీరు బ్యారేజిని తాకడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా మొత్తం 70 గేట్లను ఎత్తి దిగువకు 3 లక్షల 97 వేల 250 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్‌శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజికి వరద ఉధృతి పెరుగుతుండడంతో దిగువ ప్రాంతాల వారు, లంక భూముల రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించారు.


బుధవారం తెల్లవారుజామున కాజ టోల్‌గేటు వద్ద హైవేపై వరద నీటి ఉధృతి


రాజుపాలెం: అనుపాలెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు


గుంటూరులో నీట మునిగిన వెన్‌లాక్ మార్కెట్


తాడేపల్లి: సీతానగరం ఘాట్‌ల వద్ద కృష్ణానది వరద ఉధృతి

మంగళగిరిలో బ్రాహ్మణి పర్యటన

● చేనేతల సాధకబాధకాలపై ఆరా
● ఘనస్వాగతం పలికిన టీడీపీ శ్రేణులు


మంగళగిరిలోని చేనేత దుకాణంలో వస్త్రాలను కొనుగోలు చేస్తున్న బ్రాహ్మణి

మంగళగిరి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ సతీమణి బ్రాహ్మణి బుధవారం మంగళగిరిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె స్వయంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. నగరంలో ఓ ప్రైవేటు చేనేత వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ మంగళగిరి చేనేత వస్త్రాలు ఇంకా పెద్దఎత్తున మార్కెటింగ్ కావాలని, దేశవిదేశాలలో మంగళగిరి చేనేత బ్రాండ్ మారుమోగిపోవాలని ఆకాంక్షించారు. మంగళగిరి చేనేతకు ఓ సమున్నతమైన గౌరవాన్ని తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేశ్ చిత్తశుద్ధితో గట్టిగా పోరాడుతున్నారని చెప్పారు. అలాగే లోకేశ్ ఆధ్వర్యంలో మంగళగిరి రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయన్నారు. నగరమంతటా యుడీజీ, గోల్డ్‌హట్, 46 పార్కులు, శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయం అభివృద్ధి వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను లోకేశ్ చాల వేగంగా పట్టాలెక్కిస్తున్నారన్నారు. ఇవన్నీ రాగల కొద్ది సంవత్సరాలలోనే పూర్తయి...మంగళగిరి దేశ ప్రజలను ఆకట్టుకునే గొప్ప ఆదర్శ నియోజకవర్గంగా రూపుదాలుస్తుందన్నారు. ఈ నందర్భంగా ఓ చేనేత చీరెను బ్రాహ్మణి కొనుగోలు చేశారు.

అనంతరం కాజలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్-ఈడబ్ల్యూయస్ సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టుశిక్షణ కేంద్రాన్ని బ్రాహ్మణి సందర్శించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి కాలనీలోని 0.35 ఎకరాల్లో రూ 1.06 కోట్ల వ్యయంతో ఎంటీఎంసి అభివృద్ధి చేసిన పార్కును బ్రాహ్మణి సందర్శించారు. పార్కు వినియోగాన్ని గురించి స్థానిక మహిళలతో కాసేపు ముచ్చటించారు. అనంతరం సరదాగా పార్కులో ఏర్పాటుచేసిన ఉయ్యాలపై ఊగారు.

శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవస్థానం వద్ద దివీస్ లేబొరేటరీస్ సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్‌ప్లాంటును పరిశీలించారు. అనంతరం ఎగువ సన్నిధికి భక్తులు వెళ్లి వచ్చేందుకు లోకేశ్ ఏర్పాటుచేయించిన ఉచిత ఈవీ ఏసీ బస్సులను పరిశీలించారు. సదరు బస్సులో ఎక్కి భక్తులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమాలలో దర్శి నియోజకవర్గ టీడీపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, టీడీపి పట్టణశాఖ అధ్యక్షుడు పడవల మహేష్, నాయకులు దామర్ల రాజు, షేక్ రియాజ్, రంగిశెట్టి నరేంద్ర (బాబీ), మంగళగిరి పీఎసీయస్ అధ్యక్షుడు గాదె పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాల్యం ఆరంభ దశలోనే బలమైన పునాది పడాలి

● స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి


సెమినార్‌లో మాట్లాడుతున్న అధికారులు, ప్రతినిధులు

గుంటూరు, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): బాల్యం ఆరంభ దశలోనే చిన్నారులకు బలమైన పునాది పడాలని స్త్రీ, శిసుసంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి చెప్పారు. గుంటూరు అమరావతి రోడ్డులోని సెమినార్ హాల్లో బుధవారం ఆమె అధ్యక్షతన పూర్వ ప్రాథమిక విద్య- పునాది అంశంపై సెమినార్ జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ రవిప్రకాశ్‌రెడ్డి ప్రత్యేక అవసరాలున్న బాలల కోసం కూడా ఈసీసీ ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి నుంచి పూర్వ ప్రాథమిక విద్య బలోపేతంపై సలహాలు, సూచనలు తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన సలహాలు, సూచనలతో ఆచరణ యోగ్యమైన ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్య, గిరిజన సంక్షేమ, ఎస్సీ ఈఆర్టీ శాఖల ప్రతినిధులు, యూనిసెఫ్, ప్రథమ్, ఐటీసీ, క్రిస్స్, పడాల చారిటబుల్ ట్రస్టు తదితర ఎన్జీవో సంతస్థలు, ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ఆశలు వెల్లివిరిసేలా..

● ఆశా వర్కర్లపై కూటమి ప్రభుత్వం వరాల జల్లు
● పూర్తి వేతనంతో కూడిన ఆరునెలల ప్రశూతి సెలవులు
● 62 ఏళ్ళ వరకూ విధులు

సత్తెనపల్లి ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచడం సీజనల్ వ్యాధులు, ప్రాణాంతక వ్యాధులపై ప్రజలలో అవగాహన తదితర కీలకమైన వైద్య ఆరోగ్య సేవలను అందించే ఆశావర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ఈ మేరకు జీఓ 94 ఉత్తర్వులను వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి కృష్ణ బాబు మంగళవారం విడుదల చేశారు. ఈ ఉత్తర్వులతో జిల్లాలోని ఆశా వర్కర్లకు నేరుగా ప్రయోజనం లభిస్తుంది.

ఇవి వివరాలు..

ఇప్పటివరకు ఆశావర్కర్లకు లేని ప్రసూతి సెలవులను ఇకపై ఆరు నెలలు పూర్తి వేతనంతో ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వెసులుబాటు రెండు కాన్పుల వరకే పరిమితం చేశారు. 2010లో నియమితులైన ఆశా వర్కర్లకు ఈ సదుపాయాన్ని వినియోగించుకునే అవకాశం ఉండక పోవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. తొలిసారిగా ఆశా వర్కర్లకు 62 సంవత్సరాలు గరిష్ఠ ఉద్యోగ కాలంగా ప్రకటించారు. ఎప్పటినుంచి అమలు చేయనున్నారో స్పష్టత రావాల్సిఉంది. ఆశావర్కర్లకు నెలకు రూ.10వేల గౌరవవేతనంగా చెల్లిస్తున్నారు. ఇందులో రూ.7200 రాష్ట్ర ప్రభుత్వం మిగతా రూ.2800 కేంద్ర ప్రభుత్వం ఎన్.హెచ్.ఎం స్కీంద్వారా ఆశావర్కర్ల బ్యాంకు ఖాతాలకు నెలనెలా వేర్వేరుగా జమచేస్తున్నారు. ఆశావర్కర్ ఉద్యోగ విరమణ తరువాత ఆర్థిక భద్రత కోసం 1లక్షా 50వేల రూపాయలు గ్రాట్యూటీని, నెలకు 5 వేల రూపాయల చొప్పున గరిష్టంగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం పట్ల ఆశా వర్కర్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని రంగాల్లో రాణించేలా
విద్యార్థులను తీర్చిదిద్దాలి

● రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ

గుంటూరు(తూర్పు), ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు, గురుకుల విద్యాసంస్థల విద్యార్థులను అన్ని రంగాల్లోనూ రాణించేలా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, ఎక్స్ అఫిషియో కార్యదర్శి ఎస్ సత్యనారాయణ తెలిపారు. గుంటూరు కలెక్టరేట్‌లో బుధవారం కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల గురుకుల విద్యాసంస్థల ప్రిన్సిపల్స్, బీసీ వెల్ఫేర్, వసతి గృహాల సంక్షేమ అధికారులతో జరిగిన ప్రేరణ సమావేశంలో ఆయన ప్రసంగించారు. సంక్షేమ వసతిగృహాలు రోల్ మోడల్‌గా ఉండేలా అధికారులు విధులు నిర్వహించాలన్నారు. విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం పెంపొందించాలన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలన్నారు. అధికారులు వసతిగృహాల సమీపంలోనే నివాసం ఉంటూ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వసతి గృహాల్లో సమస్యలను పరిష్కరించే లా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మహాత్మ జ్యోతీబాపూలే రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి మాధవీలతా మాట్లాడుతూ విద్యతోపాటు వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరక్టర్ చంద్రశేఖరరాజు మాట్లాడుతూ అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో విద్యనందించాలన్న ఉద్దేశంతో అధికారులకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డీఎస్పీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ వసతిగృహాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశంలో వ్యక్తిత్వవికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, సంక్షేమశాఖ జాయింట్ డైరక్టర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి మయూరి వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ సత్యనారాయణ, పాల్గొన్న జిల్లాల అధికారులు

ఆశలు కల్పిస్తున్న 'బ్యాక్టీరియో ఫేజ్' చికిత్సలు!

● సెప్టిక్ షాక్ రోగికి ఫేజ్ చికిత్స, కోలుకున్న వైనం
● ఏపీలో మొదటిసారిగా గుంటూరు ఫేజ్ చికిత్సలు


కోలుకున్న ప్రభావతితో వైద్యులు కళ్యాణ్ చక్రవర్తి, రామకృష్ణ

గుంటూరు మెడికల్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): వివిధ మొండి జబ్బులకు ఔషధ నిరోధకత వేగంగా విస్తరిస్తున్న నేటి తరుణంలో.. చీకటిలో చిరుదీపంలా బ్యాక్టీరియో ఫేజ్ చికిత్సలు కనిపిస్తున్నాయి. మొండి బ్యాక్టీరియాలను (సూపర్ బగ్స్) అంతం చేసేందుకు అదే బ్యాక్టీరియాలను ఉపయోగించమే ఫేజ్ థెరపీ. రాష్ట్రంలో తొలిసారిగా గుంటూరులోని శ్రీహాస్పిటల్స్‌లో ఫేజ్ థెరపీ ఉపయోగించి తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌తో సెప్టిక్ షాక్‌లో వచ్చిన రోగిని రక్షించారు. శ్రీహాస్పిటల్స్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఇన్‌ఫెక్షన్ వ్యాధుల స్పెషలిస్ట్ డాక్టర్ కే కళ్యాణ్‌చక్రవర్తి ఈ కేసు వివరాలను తెలిపారు. బాపట్ల జిల్లా వెదుళ్లపల్లికి చెందిన ప్రభావతి(72) థైరాయిడ్ కేన్సర్‌కు గురయ్యారు. ఇది కుడి తొడ తుంటి ఎముకకు పాకడంతో..వైద్యులు హిప్ ఇంప్లాంట్ వేశారు. ఇంప్లాంట్ వేసిన ప్రాంతంలో ఎముక, కండరాలు తీవ్రమైన ఇన్‌ఫెక్షన్‌కు గురయ్యాయి. యాంటీబయోటిక్ మందులు వాడినా ఫలితం కనిపించలేదు. ఆమె సెప్టిక్ షాక్‌లో వెళ్లారు. దీంతో చివరి ప్రయత్నంగా ఈ ఏడాది జనవరి 26న ఆమెను చికిత్స కోసం గుంటూరులోని శ్రీ హాస్పిటల్స్‌కు తెచ్చారు.

వైద్య పరీక్షల్లో ఎసినిటో బ్యాక్టర్ బోమాని అనే సూపర్ బగ్ బారినపడటంతో ఆమె ఇన్‌ఫెక్షన్‌కు గురైనట్లు వైద్యులు గుర్తించారు. కుటుంబ సభ్యుల ఆమోదంతో చివరి ప్రయత్నంగా... కారుణ్య చికిత్స కింద బ్యాక్టీరియో ఫేజ్ థెరపీ ప్రారంభించారు. తుంటి ఇన్‌ఫెక్షన్‌కు ఫేజ్ చికిత్స చేశారు. వారంలో మూడురోజుల చొప్పున రెండు పర్యాయాలు ఫేజ్ బ్యాక్టీరియోను ఇన్‌ఫెక్షన్‌లో పంపారు. అరగంట తర్వాత డ్రెయిన్ ద్వారా ఫేజ్‌ను బయటకు పంపారు. ఫేజ్ చికిత్స సూపర్‌బగ్‌ను అంతంచేసింది. కొద్దికాలంలోనే ఇన్‌ఫెక్షన్ పూర్తిగాతగ్గి గాయం నయమైందని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. బెనారస్‌లోని డాక్టర్ గోపాల్ నాథ్ నుంచి బ్యాక్టీరియో ఫేజ్‌ను గుంటూరుకు తెప్పించి చికిత్సలు చేసినట్లు వివరించారు. క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ఫేజ్ థెరపీ మొండి ఇన్‌ఫెక్షన్లను తగ్గించడంతో పాటు రోగుల వ్యాధి నిరోధక శక్తిని పెంచే ఇమ్యునోథెరపీగా కూడా ఉపయోగపడుతుందని తెలిపారు.

జీఎంసీలో ప్రావిడెంట్ ఫండ్ కుంభకోణం

● ఉద్యోగి దుర్గాభవానీకి షోకాస్ నోటీసులు జారీ
● అదనపు కమిషనర్ చల్ల ఓబులేసు

గుంటూరు కార్పొరేషన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థలో ఆర్ఐగా పనిచేస్తున్న రేణుక దుర్గాభవానీ నగర అదనపు కమిషనర్ షోకాజ్ నోటిసులు బుధవారం జారీ చేశారు. రవీంద్రనగర్‌లో మున్సిపల్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్న రమాదేవి 2021లో తన పీఎఫ్ ఖాతా నుంచి రూ.8,21,000 డ్రా చేసుకున్నారు. అయితే సదరు సొమ్ము పీఎఫ్ ఖాతాలో విత్ డ్రా చేసుకున్నట్లు పీఎఫ్ సెక్షన్‌లో పనిచేసే రేణుకా దుర్గా భవానీ(ప్రస్తుతం ఆర్ఐగా పనిచేస్తున్నారు) పీఎఫ్ ఖాతాలో నమోదు చేయలేదు. సదరు టీచర్ లోన్ తీసుకున్నప్పటికి లోన్ తీసుకోలేనట్లుగా పీఎఫ్ ఖాతాలో కనిపిస్తుంది. ప్రస్తుతం మున్సిపల్ టీచర్లను విద్యాశాఖకు బదిలీ చేయడంతో పీఎఫ్ ఖాతాను సెటిల్‌మెంట్ చేసుకునేందుకు నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చిన సదరు టీచర్ విషయం తెలుసుకుని నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసుకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు అదనపు కమిషనర్ దుర్గాభవానీకి షోకాజ్ నోటిసు జారీ చేశారు.

అమరేశ్వరాలయ వార్షిక పవిత్రోత్సవాలు ప్రారంభం

అమరావతి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని బాలచాముండికా సమేత అమరేశ్వరస్వామి ఆలయ వార్షిక పవిత్రోత్సవాలు బుధవారం ఉదయం భక్తి శ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు, వేదపండితులు పవిత్రోత్సవాలను మంగళవాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణలతో ప్రారంభించగా దేవస్థాన సహాయ కమిషనర్ రేఖ పర్యవేక్షించారు. ఆధ్యాత్మిక ప్రసంగాన్ని పీసపాటి నాగేశ్వరశర్మ నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి, ప్రధాన, ఉపాలయాలలోని దేవతామూర్తులకు అభిషేకాలు నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, ప్రధాన కలశస్థాపన చేశారు. సాయంత్రం అగ్నిప్రతిష్ఠాపన, దీక్షా హోమాలు, మండప దేవతా హవనములు, మండప పూజలు, హారతి మంత్రపుష్పం నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే పవిత్రోత్సవాలు శుక్రవారం పూర్ణాహుతితో ముగుస్తాయి.


పవిత్రోత్సవాలను ప్రారంభిస్తున్న అర్చకులు, వేదపండితులు

వర్ష బీభత్సం

● జిల్లావ్యాప్తంగా ముంచెత్తిన వాన
● కుంభవృష్టితో జన జీవనం అస్తవ్యస్తం

(ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్)

గంట... రెండు గంటలు కాదు. ఏకంగా ఐదారు గంటలకు పైగా జిల్లా అంతటా వర్షం కుంభవృష్టిగా కురిసింది. ఎడతెరపి లేకుండా మంగళవారం రాత్రి 10 గంటలకు మొదలుకొని బుధవారం వేకువజాము వరకు వర్షం కురవడంతో దాని ప్రభావం జిల్లాపై తీవ్రంగానే చూపించింది. ఒక్క రాత్రిలోనే నెల అంతటా కలుపుకుని కురిసే వర్షం పడటంతో వరద పోటెత్తింది. ఎటు వీలుంటే అటు ఉధృతంగా ప్రవహించి లోతట్టు, నివాస ప్రాంతాలను నీట ముంచేసింది. అమరా వతిలో రికార్డు స్థాయిలో 165.5 మీమీ వర్షపాతం నమోదైం ది. పలు కాలనీలు, గ్రామాలలకు సంబంధాలను తెంచేసింది. లోలెవల్ చప్టాల వద్ద వరద రోడ్డు పైకి చేరి ప్రవహించడం తో ఆయా మార్గాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయా యి. మంగళవారం, బుధవారం కురిసిన వర్షం జిల్లాపై తీవ్ర ప్రభావాన్నే చూపించింది. పట్టణ ప్రాంతాల్లో డ్రెయినేజీ వ్యవస్థలో ఉన్న లోపాలను ఎత్తి చూపింది. పలు ప్రధాన మార్గాల్లోని రోడ్లపై నడుం లోతు పైగా వర్షం నీరు చేరి గంటల తరబడి నిలబడిపోయింది. దీంతో వాహనాల రాకపో కలకు ఆటంకం కలిగింది. గుంటూరు, నరసరావుపేట, బాప ట్లతో పాటు పలు పట్టణాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు కూడా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. బుధవారం ఉద యం కార్యాలయాలకు వచ్చిన ఉద్యోగులు, సందర్శకులు లోనికి వెళ్లేందుకు కూడా వీలు లేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు.

స్తంభించిన రాకపోకలు

గుంటూరు అమరావతి రోడ్డులో లాం వద్ద కొండవీటి వాగు ఉధృతంగా ప్రవహించి రోడ్డుపైకి చేరడంతో ఆ మార్గం లో వాహనాలను నిలిపేశారు. పోలీసులు, పంచాయతీ అధి కారులు ఇరువైపులా పహారా కాసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కారణంగా ఉద యం హైకోర్టు, సచివాలయానికి ఉద్యోగులు విధులకు హాజరు కాలేకపోయారు. పెద్దపరిమి వద్ద కొటేళ్ల వాగు ఉధృ తంగా ప్రవహించడంతో రాజధానికి రాకపోకలు నిలిచాయి. జాతీయ రహదారిపై కాజా టోల్‌ప్లాజా వద్ద వరదనీరు మూడు అడుగుల ఎత్తులో ప్రవహించ డంతో వాహనాల రాక పోకలకు ఆటంకం కలిగింది. పెద కాకానిలోని నంబూరు లో తాగునీటి చెరువు కట్ట తెగిపోవడంతో ఆ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. పాలడుగు వద్ద వాగు కూడా రహదారిపై ప్రవహిస్తున్నది. ప్రకాశం బ్యారేజీకి అంతకంతకూ పెరుగుతున్న వరద లంక గ్రామాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. కరకట్టలు బలహీనంగా ఉండడంతో ఆయా గ్రామాల ప్రజలను మరింత కలవరపాటుకు గురిచేస్తోంది.



కారంచేడు- ఆదిపూడి గ్రామాల మధ్య పొలాల్లో నిలిచిన వర్షపునీరు

రైళ్లకు కాషన్ ఆర్డర్

భారీ వర్షాలతో రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది. గుంటూరు - తెనాలి మార్గంలో 14వ నంబరు వంతెన వద్ద వరదనీరు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్లకు తగ్గించారు. అలానే పిడుగురాళ్ల - బెల్లంకొండ మధ్య 59వ నంబరు వంతెన వద్ద వరద ఉధృతంగా ఉండటంతో రైళ్ల వేగాన్ని 30 కిలోమీటర్లకు తగ్గించారు.

కృష్ణానదిలో పెరిగిన వరద

విజయపురిసౌత్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలతో కృష్ణమ్మ ఉరకలెత్తి ప్రవహిస్తోంది. ఎగువ ప్రాజెక్టుల నుంచి పోటెత్తుతోన్న వరదతో శ్రీశైలం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీటిని విడుదల చేస్తున్నారు. నాగా ర్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి 2,28,141 క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో బుధవారం ప్రాజెక్ట్ అధికారులు 26 క్రస్ట్‌గేట్లను తెరిచి దిగువకు నీటిని విడుదల చేశారు. జలాశయ నీటిమట్టం 588.90 అడుగులు ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28,754, కుడి కాల్వ ద్వారా 4050, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, 4 క్రస్ట్ గేట్లను 10 అడుగులు, 22 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,34,850 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లోగా 2,69,445 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక

తాడేపల్లి టౌన్: ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది పరవళ్లు తొక్కుతోంది. ఎగువ నుంచి బుధవారం సాయంత్రం 6 గంటలకు 3 లక్షల 63 వేల 438 క్యూసెక్కుల వరదనీరు ఇన్‌ఫ్లోగా నమోదైంది. కాగా రాత్రి 7 గంటలకు 3 లక్షల 97 వేల క్యూసెక్కుల వరద నీరు బ్యారేజిని తాకడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా మొత్తం 70 గేట్లను ఎత్తి దిగువకు 3 లక్షల 97 వేల 250 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఇరిగేషన్‌శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజికి వరద ఉధృతి పెరుగుతుండడంతో దిగువ ప్రాంతాల వారు, లంక భూముల రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించారు.

ఉధృతంగా కొమ్మమూరు కాలువ

కారంచేడు(పర్చూరు) : రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాలతో కారంచేడు కొమ్మమూరు కాలువకు భారీగా నీరు చేరింది. దీంతో కాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికే కారంచేడు వద్ద నీటిమట్టం దాదాపు ఏడున్నర అడుగులకు చేరింది. అయితే కొన్నేళ్ల నుంచి కొమ్మమూరు కాలువకు మర మ్మతులు చేయించకపోవడంతో కట్టలు బలహీన పడి మరమ్మ తులకు గురయ్యాయి. దీంతో కాలువ పరివాహ ప్రాంతాలైన కుంకలమర్రు, స్వర్ణ, కారంచేడు తదితర ప్రాంతాల లోతట్టు భూములు నీటమునిగే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లగా కాలువకు ఆరుఅడుగులకు మించి నీటి సరఫరా జరిగిన దాఖలాలు లేవు. ప్రస్తుతం నీటి పరిమాణం భారీగా పెరుగుతుండటంతో లోతట్టు గ్రామ ప్రజ లు ఆందోళన చెందుతున్నారు.

నీటి మునిగిన మాగాణి ...

భారీవర్షాలతో కాలువలు పొంగి పొరలుతుండడంతో కారం చేడు, స్వర్ణ, కుంకలమర్రు తదితర ప్రాంతాల్లోని వరివిత్తనాలు వెదజల్లిన మాగాణి, భూములు నీట మునిగాయి. ఆయా గ్రామాల్లోని పంట పొలాలు వాగులను తలపించే విధంగా ఉన్నాయి. దీంతో వరి విత్తనాలను వెదజల్లిన రైతులు ఆందోళన చెందుతున్నారు. సాగు ప్రారంభంలోనే ప్రకృతి విపత్తుతో నష్టపోవాల్సి వచ్చిందని రైతులు వాపోతున్నారు.



కొమ్మమూరు కాలువలో భారీగా చేరిన వర్షపునీరు

జిల్లాలో.. హై అలర్ట్

(5వ పేజీ తరువాయి)

కలెక్టర్ వెంకటమురళి ప్రకటించారు. కలెక్టరేట్ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి టోల్‌ఫ్రీ నెంబరు 1077తో పాటు 08643-220226 కేటాయించారు. రేపల్లె ఆర్డీవో 8648293795, కొల్లూరు 7794894544, భట్టిప్రోలు తహసీల్దార్ కార్యాలయంలో 8331913995, 8712655931 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రజలు కంట్రోల్ రూమ్‌లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. పంట కాల్వలతో పాటు డ్రెయినేజీలు పొంగి పొలాలను ముంచెత్తడంతో అన్నదాత గుండె చెరువైంది. చీరాలలోని శాంతినగర్ సమీపంలోని ప్రధాన రహదారి చెరువును తలపించేలా మారింది. తెనాలి-రేపల్లె, చీరాల నియోజకవర్గ పరిధిలోని ఈపూరుపాలెం ప్రధాన రహదార్లపై నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కారంచేడు పరిధిలోని కొమ్మమూరు కాల్వ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏడు అడుగులకు పైగా ఉధృతంగా ప్రవహిస్తోంది. వర్షాల ధాటికి కొల్లూరు మండల పరిధిలోని లోతట్టు గ్రామాల్లోని ఇళ్లను ఇప్పటికే వరద నీరు తాకింది. బుధవారం సాయంత్రం ప్రకాశం బ్యారేజీ నుంచి 3.44 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో కొల్లూరు మండలంలోని లంక గ్రామాలకు మళ్లీ వరద పొటెత్తే అవకాశాలు ఉన్నాయని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. లంక గ్రామాల ప్రజలను ముంపు భయం వెంటాడుతోంది. ఇప్పటికే అరవింద వారధి వద్ద నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది.

విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధం

కృష్ణానది వరద విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. పర్యావరణ విపత్తుల నిర్వాహణపై మంత్రి వంగలపూడి అనిత, సీసీఎల్‌ఏ కమిషనర్ జయలక్ష్మి నిర్వహించిన వీక్షణ సమావేశంలో జిల్లాలోని పరిస్థితిపై కలెక్టర్ వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. 50 వేల ఎకరాలు నీటమునిగియన్నారు. బుధవారం రాత్రికి 4లక్షల క్యూసెక్కుల వరదనీరు కృష్ణా నది నుంచి సముద్రంలోకి చేరుతుందన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి జేసీ జి.గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో 8 సెం.మీ సగటు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు కురిసిన వర్షం ధాటికి 8 సెం.మీ సగటు నమోదైనట్లు సీపీవో కార్యాలయం తెలిపింది. అత్యధికంగా చుండూరు మండలంలో 27, కారంచేడు 15, కొల్లూరు 14, కర్లపాలెం 11, వేమూరు 11 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.అమృతలూరు 10, బాపట్ల 10, చీరాల 12, వేటపాలెం మండలాల్లో 9 సెం.మీ. వర్షం కురిసింది.

ఎమ్మెల్యే దామచర్లను కలిసిన ఒడా చైర్మన్

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఒడా) చైర్మన్‌గా నియమితులైన జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ బుధవారం ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు చైర్మన్ పదవి రావడం కోసం చేసిన కృషికి దామచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే దామచర్ల ఈ సందర్భంగా రియాజ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నేత కంది రవిశంకర్ పాల్గొన్నారు.



రియాజ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల, రవిశంకర్

ఎస్సీ బాలికల వసతిగృహంలో విచారణ

చీమకుర్తి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : చీమకుర్తిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో బుధవారం డిప్యూటీ కలెక్టర్, జిల్లా షైనార్టీ సంక్షేమశాఖ అధికారి పార్థసారథి విచారణ జరిపారు. ఇటీవల హాస్టల్‌లో బాలిక జుట్టు కత్తిరించిన సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాటసమితి అధ్యక్షుడు సుజన్‌మాదిగ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు విచారణాధికారిని కలిసిన సంఘటనా బాధ్యులు, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. తన విచారణ నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో చప్పిడి వెంగళరావు, జె.ఆంజనేయులు, పేరం శ్రీనివాసరావు, చింతలపాలెం యలమందబాబు తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ కలెక్టర్‌తో మాట్లాడుతున్న నాయకులు

ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెన్స్ అసోసియేషన్ ఎన్నిక



నూతన కమిటీని అభినందిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు కార్పొరేషన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని టీటీడీ కళ్యాణ మండపంలో బుధవారం జిల్లా ట్యాక్స్ ప్రాక్టీషనర్స్ అండ్ కన్సల్టెన్స్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్స్ అందరూ సమష్టిగా ముందుకు సాగాలన్నారు. ప్రస్తుత ఆర్థికరంగంలో ట్యాక్స్ ప్రాక్టీషనర్స్, కన్సల్టెంట్స్ పాత్ర ప్రాముఖ్యమైనదని చెప్పారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షుడిగా దివి రోశయ్య, కార్యదర్శిగా సీహెచ్‌ఏబీఎస్.నారాయణ, కోశాధికారిగా కేవీ.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడిగా వై.వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీలుగా భార్గవప్రతాప్, వీఎస్.రాఘవేంద్రకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.మణికంత, సభ్యులుగా ఎ.రమేష్‌రెడ్డి, ఆర్.తేజసూర్యకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీని ఎమ్మెల్యే దామచర్ల అభినందించారు. కార్యక్రమంలో ట్యాక్స్ విభాగం జాయింట్ కమిషనర్ వై.కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ఎం.సత్యప్రకాష్, డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'డ్రగ్స్ వద్దు బ్రో'ను ఆచరించండి : సీఐ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ సుబ్బారావు

చీరాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : యువత ప్రతిఒక్కరూ 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదాన్ని ఆచరించాలని వన్‌టౌన్ సీఐ సూరేపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మత్తుపదార్థాల ప్రభావంతో అధ్వానంగా మారుతున్న సమాజ స్థితిగతులను గురించి వివరించారు. అలాగే మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితం ఛిన్నాభిన్నమవుతుందన్నారు. పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.





ఇందిరమ్మకాలనీ 2, 4వ లైన్‌లోని గుంతల్లో నిలిచిన వర్షపునీరు



కేశవరాజుకుంటలోని చిన్నమల్లేశ్వరకాలనీ జలమయం

చినుకుపడితే చిత్తడే..!

● భారీ వర్షానికి తడిసి ముద్దయిన నగరం
● పలు ప్రాంతాల్లో అస్తవ్యస్తం

ఒంగోలులో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఏకధాటిగా కురిసిన వానకు నగరం తడిసి ముద్దయింది. దాంతోపాటు పలు కాలనీల్లో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలకు పాట్లు తప్పలేదు. లోతట్టు ప్రాంతాల్లోని రోడ్లపై నీరు నిలిచి బురదమయంగా మారాయి. నగరంలోని ప్రధాన వీధులన్నీ వర్షపునీరు, మరోవైపు లోతట్టు ప్రాంతాల్లో చెరువులను తలపించాయి. రెండు రోజులుగా ముసురుతో కూడిన వర్షంతో పీవీఆర్ స్కూలు ఆవరణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, కొప్పోలురోడ్‌లోని ఇందిరమ్మ కాలనీ, జర్నలిస్ కాలనీ, ఇరిగేషన్ కార్యాలయం, మినీ స్టేడియంలో భారీగా వర్షపునీరు చేరింది. అలాగే శివారు కాలనీలైన వెంకటేశ్వర కాలనీ, బలరాంకాలనీ, బిలాల్‌నగర్, కరుణా మిలటరీ కాలనీ, బాలినేని భరత్‌కాలనీ, ఇందిరాకాలనీ, గుర్రజంజాషువా కాలనీ, మదర్ థెరిస్సాకాలనీ, ప్రగతి కాలనీ, చినమల్లేశ్వర కాలనీలతోపాటు నగరంలోని కర్నూలురోడ్డు, నెల్లూరు బస్టాండ్, ఆర్టీసీ ఆవరణం, రైల్వేస్టేషన్‌రోడ్, పలు ప్రాంతాలలో నీరు నిలిచి ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు.

\- ఒంగోలు కార్పొరేషన్(ఆంధ్రజ్యోతి)



ఇందిరమ్మకాలనీ 5వ లైన్‌లో..



కొప్పోలు రోడ్డులో..

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

● బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలులో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. స్థానిక లాయర్‌పేటలోని టంగుటూరి ప్రకాశంపంతులు విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీ మంగమూరు రోడ్డు జంక్షన్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణాలను అర్పించి మనకు స్వాతంత్ర్యం తీసుకువచ్చారని, అటువంటి మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు పీవీ.శివారెడ్డి, డాక్టర్ కొమ్మి నర్సింగరావు, మాకినేని అమరసింహం, తిరంగా యాత్ర ఇన్‌చార్జి దామెదర్, బొద్దులూరి ఆంజనేయులు, పి.లక్ష్మణ్, రమాదేవి, దండు శ్రీనివాసులు, రావులపల్లి నాగేంద్రయాదవ్, పి.తిరుమల, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, విద్యార్థులు

సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

● రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఈశ్వరయ్య

ఒంగోలు కలెక్టరేట్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో ఈనెల 20 నుంచి 25వతేదీ వరకు జరగనున్న సీపీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య కోరారు. స్థానిక మల్లయ్యలింగం భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఈశ్వరయ్య మాట్లాడుతూ సీపీఐ వంద వసంతాలను పురస్కరించుకొని ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభలకు ముఖ్యఅతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవుతారన్నారు. అలాగే ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 20నుంచి 24వ తేదీ వరకు ఒంగోలు కళా ఉత్సవాల పేరుతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెయ్యి మందికి పైగా కళాకారులు పాల్గొంటారన్నారు. 23న భారీ ప్రజాప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటనలు కేవలం మీడియాకే పరిమితం అవుతున్నాయని ఆరోపించారు. ఒంగోలు డెయిరీ పాలకుల నిర్లక్ష్యం, అవినీతి వల్లే మూతపడిందన్నారు. ఆయా అంశాలపై రాష్ట్రమహాసభల్లో చర్చించి పోరాటాలకు దిశా నిర్దేశం చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ, నాయకులు ఆర్.వెంకట్రావు, శ్రీరామ్ శ్రీనివాసులు, కొత్తకోట వెంకటేశ్వర్లు, యుగంధర్, రాజేంద్ర, వలరాజు, నాగభూషణం, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఈశ్వరయ్య, నాయకులు

కొరమీను చేపల పెంపకంపై శిక్షణ

మార్టూరు,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి) మండల సమాఖ్య భవనంలో ఆక్వా వారితో సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ ద్వారా కొరమీను చేపల పెంపకంపై బుధవారం రైతులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొరమీను చేపల పెంపకం దారులకు పలు సూచనలను చేశారు. వాటి పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో డీపీఎం రవీంద్రబాబు, ఏపీఎంలు శ్రీనివాసరెడ్డి, సురేంద్రబాబు, పలు మండలాలకు చెందిన కొరమీను చేపల పెంపకం దారులు, వాటి పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులు పాల్గొన్నారు.

మహిళకు కుట్టుమిషన్ అందజేత



కుట్టుమిషన్‌ను అందజేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

అద్దంకిటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో బుధవారం ఓ మహిళకు జీవనాధారంగా కుట్టు మిషన్‌ను అందజేశారు. రావినూతల ఎలిజిబెత్ అనే మహిళకు రోటరీ మాజీ అసిస్టెంగ్ గవర్నర్ అద్దంకి లేవి ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన సౌజన్యంతో రూ.8 వేల విలువైన కుట్టుమిషన్‌ను అందించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బాచిన శివధర పూర్ణచందరరావు, అలహరి హరిప్రసాద్, శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, శివయ్య, శ్యామ్‌బాబు, ఖాజావలి, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కలశ పునఃప్రతిష్ఠ మహోత్సవం

అద్దంకిటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కలిశ పునఃప్రతిష్ఠ మహోత్సవం బుధవారం ఆలయంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమాలల్లో దాతలు కోనేటి అనిల్‌కుమార్ దంపతులు, కోనేటి శేఖర్ దంపతులు పాల్గొని ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ గుంజి శ్రీనివాసరావు, మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



కలిశ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

సంతమాగులూరు ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) వర్షాకాలం రావడంతో గ్రామాల్లో సీజనల్ వ్యాధులపై పంచాయతీ అధికారులు దృష్టి సారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేశారు. ఇంటిముందు మురుగునీరు చెత్తచెదారం లాంటివి, పాడైన కొబ్బరి బోండాలలో నీళ్ల నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే ఇంటిముందు పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. మక్కినవారిపాలెం, ఏల్చూరు, కార్యదర్శులు నాగార్జున, పున్నారావు ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి బుధవారం సాయంత్రం గ్రామలలో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

చీరాల కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయాలి

● మంత్రుల కమిటీకి వినతి అందించిన దేవరాజ్

చీరాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : చీరాల కేంద్రంగా జిల్లాను ఏర్పాటు చేసి స్వతంత్ర్య సమరయోధులు, చీరాల - పేరాల ఉద్యమ కారులు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య పేరు పెట్టాలని సాధన సమితి ప్రతినిధులు తాడివలస దేవరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం సచివాలయంలో జిల్లాల విభజన మంత్రుల కమిటీ సమావేశంలో దేవరాజ్ వినతిని అందించి అభ్యర్థించారు. చీరాల్లో అన్నివిధాలుగా సౌకర్యాలు ఉన్నట్లు వివరించారు. కొన్ని నియోజకవర్గాలతో పోలిస్తే చీరాల అభివృద్ధి చెందిన ప్రాంతంగా మంత్రులకు వివరించారు. డేవిడ్ ఆయన వెంట ఉన్నారు.

విద్యార్థినుల మిస్సింగ్- ఛేదించిన పోలీసులు

వేటపాలెం (చీరాల), ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఇరువురు ఇంటర్ విద్యార్థినుల మిస్సింగ్ కేసును వేటపాలెం పోలీసులు ఛేదించారు. చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్సై జనార్థన్ తెలిపిన వివరాల ప్రకారం.. చదువుపై ఇద్దరు విద్యార్థినులు ఆసక్తి లోపించడంతో తల్లిదండ్రులు మందలించారు. దీంతో వారు సోమవారం ఇంటి నుండి అదృశ్యమయ్యారు. ఘటనపై తల్లిదండ్రులుకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వారిని గుర్తించి బుధవారం తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. అంతేకాకుండా తల్లిదండ్రులకు, చిన్నారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.





వర్షపునీటిని బయటకు పంపేందుకు చీరాలలో పూడిక తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్, రోడ్డుపై నిలిచిన నీటిని పరిశీలిస్తున్న చైర్మన్ సాంబశివరావు, బల్లికురవ ఎస్టీ కాలనీ ముందు నిలిచిన వర్షపునీరు

వాగులు కాదు.. రహదారులే..

- పలుచోట్ల భారీ వర్షం- లోతట్టు ప్రాంతాలు జలమయం
- పైర్లకు వర్షం ఉపయోగమే

చీరాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : మూడు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షం కారణంగా నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రహదారులు సైతం వంకలను తలపిస్తున్నాయి. డ్రయిన్‌లు పొంగి నివాసాల్లోకి మురుగు చేరుతుంది. చెట్లు, పుట్టలు సైతం జలమయమై వాగుల మాదిరిగా దర్శనిమిస్తున్నాయి. పలు చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. చీరాల - బాపట్ల ప్రధాన రహదారిలో పలు చోట్ల పెద్దఎత్తున నీళ్ల నిలిచాయి. ఈక్రమంలో ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం మండలాల్లో ప్రస్తుతం వేరుశనగ మాత్రమే సాగు ప్రారంభమైంది. అయితే ఇప్పటి వరకు కురిసిన వర్షంతో పెద్దగా సమస్యలు ఉండవని, ఇదే తరహా కొనసాగితే పంట నష్టం భారీగానే ఉంటుందని అధికారులు చెబుతున్నారు. మున్సిపాలిటీలో చైర్మన్ సాంబశివరావు ఆధ్వర్యంలో మురుగు కాలువలు పూడిక తీసే పనులు ప్రారంభించారు. అలాగే ఈపూరుపాలెం పరిధిలో సెక్రటరి మురళీ బాపూజీ సిబ్బంది సహాయంతో గ్రామంలో సుమారు 500 మీటర్లు మేర శుభ్రం చేయించి వర్షపు నీటిని ఈపూరుపాలెం స్ట్రయిట్‌కట్‌లోకి వదిలే ప్రయత్నం చేస్తున్నారు.

బల్లికురవ : రోడ్డు అంచులను కాలువను పూడ్చి నిర్మించిన అక్రమ నిర్మాణాలతో వర్షాలు కురిస్తే నీరు వెళ్లే మార్గం ఉండడం లేదు. దీంతో తరచూ పెద్ద ఎత్తున నీరు రోడ్లపై నిల్వ ఉంటోంది. రహదారిపై నీరు నిలవడంతో రోడ్డు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. బల్లికురవ నుంచి సంతమాగులూరు వెళ్లే రోడ్డులో ఎస్టీకాలనీ ముందు భాగంలో మురుగునీరు వెళ్లే కాలువను పూడ్చివేసి ఓ వ్యక్తి కొన్ని గదులను నిర్మించాడు. దీంతో రోడ్డు పక్కన వెళ్లాల్సిన నీరు రోడ్డుపైనే నిలుస్తోంది. దీంతో అర్అండ్‌బీ రోడ్డులో రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా, రోడ్డుపై వాగుమాదిరిగా నీరు ఉంటుందని వారు వాపోతున్నారు. కాలువను పూడ్చి గదుల నిర్మాణం చేపట్టినా, అధికారులు ఎవరు పట్టించుకోలేదని వారు ఆరోపిస్తున్నారు. పెద్దపాటి వర్షం కురిస్తే రోడ్డు కూడా కనిపించకుండా నీరు నిలుస్తోందని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు అంచులలో కాలువను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

మేదరమెట్ల : భారీవర్షాలతో ప్రజల సాధారణ జీవనానికి అంతరాయం కలిగింది. మంగళవారం రాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు పొలాలకు గండ్లు పడడంతో పాటు కొన్నిచోట్ల రహదారులు కోతకు గురయ్యాయి. దైవాలరావూరులోని ప్రాథమిక పాఠశాలలో నీరు నిలిచి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. పాఠశాల ఆవరణ అంత నీరు నిలవడంతో నీటిలో తరగతి గదులకు వెళ్ళాల్సి వచ్చింది. మండలంలోని పలు పాఠశాలల్లో నీరు నిలిచినప్పటికీ, విద్యార్థులకు ఇబ్బందికరంగా లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాలలో నీరు నిలువకుండా చూడాలని తల్లిదండ్రులు, గ్రామస్థులు కోరుతున్నారు.

మొక్కజొన్నలో నీరు నిల్వలేకుండా చూడండి

అద్దంకిటౌన్ : మొక్కజొన్న సాగు చేసిన రైతులు పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ఏవో కొత్రపాటి వెంకటకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని మైలవరం, ఉప్పలపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల పరిధిలో సాగుచేస్తున్న పంటలను అధికారులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రెండు రోజులు నుంచి కురుస్తున్న భారీవర్షాలు కురుస్తున్నందున 30 రోజుల లోపు ఉన్న మొక్కజొన్న పొలాల్లో నీరు నిల్వ ఉంటే వెంటనే బయటకు పంపాలన్నారు. తేమ అధికంగా ఉన్న చోట ఎకరాకు 30 కిలోల యూరియా, 25 కిలోల పొటాష్ చల్లుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవో కోటేశ్వరరావు, వీఏఏ పవన్‌సాయి, ఆత్మ బీటీఎం కోటేశ్వరరావు, రైతులు రాధాకృష్ణమూర్తి, సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు : రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం మండలంలోని పలు గ్రామాలలో 1250 ఎకరాలలో మినుము, 150 ఎకరాలలో మొక్కజొన్న, 50 ఎకరాలలో పత్తి, వందల ఎకరాలలో పశువుల మేతకోసం మేతజొన్న సాగు చేపట్టినట్లు ఏవో డి.సుబ్బారెడ్డి తెలిపారు. మినుము ఇతర పంటల సాగు చేపట్టిన నెలరోజుల వ్యవధిలో కనీస వర్షంలేక పైరు ఎండుమొఖం పట్టిన పరిస్థితి నెలకొంది. మంగళ, బుధవారాల్లో కురుస్తున్న వర్షం పైరుకు బఊపిరిపోసింది. మంగళవారం 40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.




రోడ్డు అంచు మూసివేయడంతో బల్లికురవలో నిలిచిన వర్షపునీరు, జీవం పోసుకున్న మినుము

ఏబీసీ డైవర్షన్ వద్ద పొంచి ఉన్న ప్రమాదం



జారుడు బల్లలాగా మారిన ఏబీసీ వంతెన డైవర్షన్ రోడ్డు

బల్లికురవ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అద్దంకి బ్రాంచ్ కాలువ వల్లాపల్లి లాకుల వద్ద నూతనంగా నిర్మిస్తున్న వంతెన వద్ద ఏర్పాటు చేసిన డైవర్షన్ రోడ్డులో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. డైవర్షన్ రోడ్డు సక్రమంగా వేయకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా, బురద మట్టితో రోడ్డు జారుడు బల్లలాగా మారిందని ప్రజలు వాపోతున్నారు. మంగళ, బుధవారాల్లో కురిసిన వర్షాలతో ఏబీసీ వంతెన వద్ద ఉన్న రోడ్డుపై వాహనాలు వెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నాయి. బస్సులు సైతం ఈ మార్గంలో వెళ్లే వీలు లేక కొమ్మినేనివారిపాలెం మీదుగా వెళ్లాల్సి వస్తోంది. ఎర్రమట్టిని డైవర్షన్ రోడ్డుపై తోలితే చిన్నపాటి వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండదని ప్రజలు వాపోతున్నారు. వంతెన పనులు శరవేగంగా పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.

అనారోగ్య బాధితులకు సాయం

మార్టూరు,ఆగస్టు13(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు హెల్పింగ్ హాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సాయం చేశారు. రూ.10 వేల నగదు, 25 కిలోల బియ్యం బస్తాను అందచేశారు. వారు విజయనగర్ కాలనీలో నివసిస్తున్న దివ్యాంగుడు అంబటి నాగేశ్వరరావుకు, చిమ్మిరిబండ గ్రామంలోని దుడ్డు అంజయ్య, దుడ్డు పెద్దమ్మాయికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో పఠాన్ ఖాదర్‌వలి, షేక్ భాషా, జాష్టి సాంబశివరావు, షట్టా అయ్యప్పస్వామి, తాళ్లూరి మార్తా శ్రీను, షేక్ అలా భక్షు, షేక్ హబీబా తదితరులు పాల్గొన్నారు.

16న షటిల్ టోర్నమెంట్

పర్చూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) పర్చూరులోని ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో ఈ నెల 16న ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయిలో మెన్స్ డబుల్ షటిల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తంగెళ్ల మల్లికార్జునరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి బహుమతి రూ.10,000, రెండవ బహుమతి రూ.8,000, మూడవ బహుమతి రూ.6,000, నాల్గవ బహుమతి రూ.4000ల చొప్పున అందిస్తామన్నారు. వివరాలకు 9032972973, 9573727550 నంబర్లను సంప్రదించాలన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. **నిర్వాహక కార్యాలయం**: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బౌరం క్యూ పార్క్, జనరల్4/1,TTC,థానే బేలాపూర్ రోడ్,మన్పోలి,నవీ ముంబై-400710

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలంపాటను మేము వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

AUCTION DATE 21.08.2025, AUCTION PLACE:SHRIRAM FINANCE LTD,12-8-04, 1st Floor, AG COLLEGE ROAD ,BESIDE ANJANEYA SWAMY TEMPLE, Bapatla - 522 101, Guntur (Dist),

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
MRTRUPJ2502080002	ALAPATI SATYANARAYANA	CRKPLPJ2502250002	VENKATESWARA SWAMY BATTU
CRKPLPJ2502080002	VENKATESWARA SWAMY BATTU	RPLL1PJ2411110001	BAJI SHAIK
BPTL1PJ2502120003	GOPALAM SAIKAM		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ జి.వెంకటేశ్వర్లు** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును.కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 13.08.2025 **అధీకృత అధికారి,**
స్థలం: గుంటూరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

ఏటీఎంలో ఘరానా మోసం

- బ్యాంకు ఖాతా నుంచి రూ.40 వేలు అపహరణ
- వన్‌టౌన్‌లో కేసు నమోదు

చీరాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఏటీఎంలో నగదు డ్రా చేసుకుంటున్న వ్యక్తికి మరొక వ్యక్తి మాయమాటలు చెప్పి బ్యాంకు ఖాతా నుంచి నగదు అపహరించాడు. దీంతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలేనికి చెందిన వాయల రాంబాబు బుధవారం మధ్యాహ్నం చీరాల ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచి ఏటీఎంలో నగదు డ్రా చేసేందుకు వెళ్లగా, అప్పటికే గుర్తు తెలియని వ్యక్తి అక్కడ ఉన్నాడు. అయితే రాంబాబు యధావిధిగా డబ్బులు డ్రా చేసుకునే క్రమంలో గుర్తు తెలియని వ్యక్తి జోక్యం చేసుకొని మాయమాటలతో మభ్యపెట్టాడు. డబ్బులు డ్రా చేసేందుకు సాయం చేస్తానంటూ పథకం ప్రకారం వెంట తెచ్చుకున్న నకిలీ ఏటీఎంను రాంబాబుకు మార్చేశాడు. అయితే ఎన్నిసార్లు డ్రా చేసిన డబ్బులు డ్రా కాలేదు. దీంతో రాంబాబు విషయం తెలుసుకునేందుకు బ్యాంకుకు వెళ్లగా అప్పటికే అతని ఖాతా నుంచి నగదు డ్రా చేసినట్లు తెలిపారు. పైగా ఆయన వద్ద ఉన్న కార్డు ఆయనదు కాదని చెప్పడంతో అసలు విషయం గ్రహించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. దీంతో సీఐ సుబ్బారావు కేసు నమోదు చేసి సీసీ కెమెరా ఆధారంగా నేరస్థుడిని గుర్తించే పనిలో పడ్డారు.

మినీస్టేడియం నిర్మాణానికి సన్నాహాలు

- స్థల పరిశీలన చేసిన స్పోర్ట్స్ అథారిటీ అధికారులు
- కళాశాల మైదానంలో అన్ని వసతులు ఉండేలా ప్రణాళిక

బల్లికురవ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రం బల్లికురవలో ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడేలా మీని స్టేడియం నిర్మించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అవసరమైన నిధులు ప్రభుత్వం నుంచి సమకూర్చేందుకు ముందుకు రావడంతో అధికారులు స్పందించారు. బుధవారం బాపట్ల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆఫీసర్ కే.పాల్‌కుమార్, విజయవాడ డీఈ అనీల్‌లు జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించారు. సుమారు రూ.4 కోట్ల నిధులు ఈ స్టేడియం నిర్మాణానికి అవసరమని ప్రాథమిక అంచనా వేశామన్నారు. కళాశాల 11 ఎకరాలకు చుట్టుతా ప్రహారీ గోడ, లోపల మీని స్టేడియం, వాకింగ్ ట్రాక్, పలు క్రీడలకు సంబంధించిన కోర్టులు, ప్రత్యేక జిమ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కళాశాల స్థలానికి అన్ని వైపులా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయించాలని తహసీల్దార్ రవినాయక్‌ను కోరారు. రెండు రోజుల్లో సర్వే చేయిస్తామని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో మంత్రి వ్యక్తిగత సహాయకులు బాలాజీ, మండల సర్వేయర్ సత్యనారాయణ, క్రీడా విభాగం ఏఈలు రాంబాబు, నితిన్, సొసైటీ చైర్మన్ గొట్టిపాటి లక్ష్మయ్య, టీడీపీ గ్రామ నేతలు నాగబోయిన సింగారావు, పావులూరి ఏడుకొండలు, సర్పంచ్ పందిరి అంజిబాబు, ప్రిన్సిపాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కళాశాల స్థలాన్ని పరిశీలిస్తున్న స్పోర్ట్స్ అధికారులు



వల్లాపల్లి ఎస్టీ కాలనీలో పారిశుధ్యం పడక

- వ్యర్థాలతో పూడిపోయిన కాలువలు
- పొంచి ఉన్న అంటువ్యాధుల ముప్పు

బల్లికురవ, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వల్లాపల్లి ఎస్టీకాలనీలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో ఉన్న మురికి కాలువలు పూడిపోవడంతో స్థానికుల మధ్య నిత్యం చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. అదికారులు మాత్రం కాలువలో వ్యర్థాలను తీసేందుకు ముందుకు రావడం లేదని ప్రజలు వాపోతున్నారు. గత నెలలో గ్రామంలో కొంతమేర పారిశుధ్య పనులు చేపట్టినా, చేయించిన ఎస్టీ కాలనీలో మాత్రం సక్రమంగా చేపట్టలేదని వారు వాపోతున్నారు. రోడ్డుపైనే మురుగు పారుతోందని కాలువల్లో వ్యర్థాలు పేరుకు పోయాయని గడ్డి పెరిగిందని రోజు దోమల బెడదతో ప్రజలు విలవిలలాడిపోతున్నారు. అధికారులు వెంటనే గ్రామంలో పారిశుధ్య పనులు చేయించి ఎస్టీ కాలనీలో మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




ఎస్టీ కాలనీలో రోడ్డుపై పారుతున్న మరుగునీరు, పూడుకు పోయిన కాలువ

వాహనాల్లో డీజిల్ చోరీ ముఠా అరెస్టు

అద్దంకిటౌన్, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బస్సులో డిజిల్ దొంగతనం చేసిన దొంగలను అద్దంకి పోలీసులు పట్టుకున్నారు. సీఐ సుబ్బరావు వివరాలను వెల్లడించారు. ఈ నెల 10న రామ్‌నగర్ పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న బస్సులో నుంచి డీజిల్ చోరీ జరిగింది. బస్సు యజమాని మెరువ శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు నిర్వహించారు. ఈ కేసులో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామం, సీతారామపురం తండాకు చెందిన బాణావత్ బాలబాదు నాయక్, బాణావత్ తులసిబాబునాయక్, మోరజోతు శ్రీనునాయక్, గంగులపల్లి తండాకు చెందిన రామవత్ దుర్గప్రసాద్ నాయక్‌లను చోరి చేసినట్లు గుర్తించారు. వీరిని శింగరకొండ సమీపంలోని అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 150 లీటర్లు డిజిల్, ఒక ఇన్నోవా కారు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై గతంలో సంతమాగులూరు, కారంపూడి, బండ్లమొటు, బట్టిప్రోలు, పోలీస్‌స్టేషన్ల పరిధిలో డిజిల్ దొంగతనం కేసులు నమోదయ్యాయని సీఐ సుబ్బారావు తెలిపారు.



డీజిల్ దొంగతనం చేసిన నిందితులతో పోలీసులు

అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్

- మంత్రి వర్గం ఉపసంఘానికి ప్రతిపాదనలు

అద్దంకి, ఆగస్టు 13(ఆంధ్రజ్యోతి): అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందినట్లు మంత్రివర్గ ఉపసంఘం వెల్లడించింది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, చేర్పులు మార్పులపై బుధవారం మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. ఈ సందర్భంగా వచ్చిన అర్జీల వివరాలను మంతి వర్గ ఉపసంఘం వెల్లడించింది. అందులో అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ప్రతిపాదనలు వచ్చినట్లు తెలిపారు. గతంలోనే మంత్రి రవికుమార్ పలుమార్లు అద్దంకి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయారు. ఈ నేపథ్యంలోనే మంత్రి వర్గ ఉపసంఘం కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ

పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు: నం.1) శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, తండ్రి కృష్ణమూర్తి, పదమట బజార్, చిన్నగంజాం, పెద్దగంజాం, ప్రకాశం జిల్లా-523186 (స్వర్గీయ మన్నం కృష్ణమూర్తి రెడ్డి మరియు స్వర్గీయ వెంకటేశ్వరమ్మ న్యాయ వారసుల హోదాలో మరియు అతని వ్యక్తిగత హోదాలో), నం.2) శ్రీమతి నాగేశ్వరమ్మ, భర్త, శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, పదమట బజార్, చిన్నగంజాం, పెద్దగంజాం, ప్రకాశం జిల్లా-523186. నం.3) కుమారి మన్నం దేవి, తండ్రి. శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, పదమట బజార్, చిన్నగంజాం, పెద్దగంజాం, ప్రకాశం జిల్లా-523186 వారి నుండి **11-08-2025** నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయిలతో కలిపి **10-08-2025** నాటికి రూ. **1,15,38,202/-** (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల ముప్పై ఎనిమిది వేల రెండు వందల రెండు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, **SARFAESI** చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూలు-ఎ : (శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, తండ్రి కృష్ణమూర్తికి చెందిన ఆస్తులు)
ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్-రిజిస్ట్రేషన్, ఒంగోలు మునిసిపల్ ఏరియా, పెల్లూరు గ్రామం, పాత స.నం.81/1ఎ, కొత్త స.నం.81/1ఎ1 లోని ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం గల షెడ్యూల్ ఆస్తి అప్రూవ్డ్ ప్లాన్ ప్లాట్ నం.23 గల స్థలం **ఆస్తి యావత్తు సరిహద్దులు: తూర్పు**: తాటిపర్తి సుబ్బారెడ్డి విక్రయించిన భూమి- 43 అ.లు, **దక్షిణం**:మంగళంపూడి రామిరెడ్డికి చెందిన ప్లాట్ నం.24-64 అ.లు, **పశ్చిమం**: 30 అ.ల.వెడల్పు బజార్-40 అ.లు, **ఉత్తరం**: ఒవిఎస్ శైలజ కుమారి ప్లాట్ నం.22- 063 1/2 అ.లు. 2,646 చ.అ.లు.లేదా 36 గదీలు లేదా 54 చ.అ.లు లేదా 294 చ.గ.లు లేదా 246.96 చ.మీ ఖాళీ స్థల విస్తీర్ణ సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ. 16,00,000/-
(రూపాయలు పదహారు లక్షలు మాత్రమే)

షెడ్యూలు-బి: (శ్రీ మన్నం వెంకట నాగేశ్వర రెడ్డి, తండ్రి కృష్ణమూర్తికి చెందిన ఆస్తులు)
ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పేర్నమిట్ట గ్రామ పంచాయతీ, పేర్నమిట్ట గ్రామ, స.నం.183/5బి లోని ఎ.1.73 సెంట్ల విస్తీర్ణం గల షెడ్యూల్ ఆస్తి ప్లాట్ నం.11 గల ఖాళీ స్థలం ఆస్తి యావత్తు **సరిహద్దులు: తూర్పు**: చెరువు మల్లిఖార్జునశాస్త్రి-52.10అ.లు, **దక్షిణం**:25 అ.ల వెడల్పు రోడ్-52 అ.లు, **పశ్చిమం**: బెజవాద సుబ్బారావవు-52.10 అ.లు, **ఉత్తరం**: సుంకర పద్మజ- 52 అ.లు. 2,709.2 చ.అ.లు.లేదా 301.02 చ.గలు లేదా249.8 చ.మీ.లు లేదా 37గదీలు 62 చ.అ.ల స్థల విస్తీర్ణ సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ. 30,00,000/-
(రూపాయలు ముప్పై లక్షలు మాత్రమే)

షెడ్యూలు-డి : (స్వర్గీయ మన్నం కృష్ణమూర్తి రెడ్డి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవారసులు శ్రీ వెంకట నాగేశ్వర రెడ్డికి చెందిన ఆస్తులు)
ప్రకాశం జిల్లా, అమ్మనబ్రోలు సబ్-రిజిస్ట్రేషన్, చిన్నగంజాం మండలం, పెద్దగంజాం పంచాయతీ మరియు గ్రామం, స.నం.607/1, షెడ్యూల్ భూమి మరియు భవనం ఆస్తి యావత్తు సరిహద్దులు: తూర్పు: మన్నం మూర్తిరెడ్డి మరియు ఇతరులుకు విక్రయించిన స్థలం-124 లింకులు, దక్షిణం:పాలేటి రామకోటి రెడ్డి భూమి-71 లింకులు, పశ్చిమం:వాలేటి రామకోటి రెడ్డి భూమి-122 లింకులు, ఉత్తరం: రోడ్-84 లింకులుగల 458.30చ.గ.ల స్థల విస్తీర్ణ సరిహద్దులతో.

రిజర్వు ధర: రూ. 1,50,00,000/-
(రూపాయలు ఒక కోటి యాభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
08-09-2025	**సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ,** నం.37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002. టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.లు: 9347078104, 8925876329

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు **మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఒంగోలు శాఖ, నం.37-1-167 (55), గ్రౌండ్ ఫ్లోర్, వాసు ప్లాజా, కర్నూల్ రోడ్, ఒంగోలు, ప్రకాశం, ఆంధ్రప్రదేశ్-523002** వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను **"సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్"** పేరున తీసిన రిజర్వు ధరలో **10 శాతం** బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్/ పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్** వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు **టెలిఫోన్ నం.08592-282912, సెల్ నం.లు.: 9347078104, 8925876329** లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన **మ.01.00 గం.కు** కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన **వెంటనే** అమ్మకం మొత్తంలో **25% (చెల్లించిన బయానా కలిపి)** చెల్లించాలి మరియు మిగిలిన **75%** మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి **15 రోజులలోగా** చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన **25%** మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెటును అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన ఛార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ ఛార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 12.08.2025 **అధీకృత అధికారి**

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, **CIN** - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com